# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శనివారం 10, జూన్ 2023 | 16 పేజీలు


## గోదావరి బ్రిడ్జి వద్ద గోదావరి నదికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సిఎం కేసీఆర్



2లో...



# విత్తనాలకై రైతులు ఎదురు చూపులు

2 లో..


జిల్లాకు జిలుగు 13300 క్వింటాళ్లు, జనుము 1200 క్వింటాళ్లు రాక

బారులు తీరిన రైతులు వారం రోజుల్లోనే కొనుగోళ్లు పూర్తి

పచ్చిరొట్ట విత్తనాలకై కార్యాలయాల చుట్టు తిరుగుతున్న రైతులు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రైతులు ఖరీఫ్ పంటలో ఎరువులకు బదులుగా పచ్చిరొట్టు విత్తనాలు వేసి భూమి సారం పొందడంతో పాటు పంట దిగుబడి ఎక్కువగా వస్తుందని రైతులు ఎగబడి జిలుగు, జనుము విత్తనాలు కొనుగోలు చేయడంతో తీవ్ర కొరత ఏర్పడ్డది. కాగా రైతులు పచ్చిరొట్టు ఎరువు అనేది వ్యవసాయంలో పద్ధతిగా ఈ మొక్కలను ప్రత్యేకంగా మట్టిలో నాటడానికి పెంచుతారు.అవి పెరిగి ఎరువుగా ఎపుగా ఉంటాయి.



## అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

16లో...






## ఊర చెరువు పండగలో అపశృతి



2లో...

అదుపు తప్పిన మంత్రి గంగుల ఉన్న నాటుపడవ

బావుపేట చెరువు నీళ్ళలో పడ్డ మంత్రి

అప్రమత్తమై సురక్షితంగా రక్షించిన పోలీసులు

**కరీంనగర్, ప్రభాతవార్త :** ఊర చెరువు పండుగలో అపశృతి చోటు చేసుకుంది. రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం రాష్ట్రంలోని ప్రతి గ్రామంలోని ఊరి చెరువు వద్ద వేడుకలు నిర్వహించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారు.

## కవి సమ్మేళనంను విజయవంతం చేయాలి

జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా



2 లో..













# విత్తనాలకై రైతులు ఎదురు చూపులు

మొదటి పేజీ తరువాయి..

ఈ పచ్చిరొట్టు విత్తనాలైన జిలుగు, జనుము రైతులు భూమి క్షీణత ప్రమాదాన్ని తొలగించవచ్చు. దీంతో వరి అధిక దిగుబడి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.కాగా ఈ ఖరీఫ్ పంటకు ప్రభుత్వం జగిత్యాలకు జిల్లాకు జిలుగు 13300, జనుము 1200 కేటాయించింది, జిల్లాలోని మండలాల వారిగా బీర్పూర్ మండలానికి జిలుగు 490 క్వింటాళ్లు, జనుము 70 క్వింటళ్లు, బుగ్గారం 420, 50, ధర్మపురి 850, 60,గొల్లపల్లి 1020, 60, ఇబ్రహింపట్నం 560, 60, జగిత్యాల అర్బన్ 190, 60. జగిత్యాల రూరల్ 880. 70 . కథలాపూర్ 880, 70, కొడిమ్యాల 750, 60. కొరుట్ల 750, 60, మల్లాపూర్ 900. 80. మల్యాల 520, 50 మేడిపల్లి 970, 80, మెట్పల్లి 900, 70, పెగడపల్లి 960, 80, రాయికల్ 800, 80, సారంగాపూర్ 520, 60 , వెల్గటూర్ మండలానికి జిలుగు 940 క్వింటళ్లు , జనుము 80 క్వింటళ్ల వరకు ప్రాథమిక సహకార సంఘాలకు సరఫరా చేసినారు.ఆయా ప్రాంతాల రైతులు బారులు తీరి జిలుగు, జనుము విత్తనాలను కొనుగోలు చేయడంతో వారం రోజులలో అయిపోయినాయి. కొందరు రైతులు మాత్రమే తీసుకున్నారు.జిల్లాకు పచ్చిరొట్టు విత్తనాలు తక్కువగా రావడంతో సరిపోలేదు.ఇంక రైతులు అనేక మంది రైతులు పచ్చిరొట్టు విత్తనాలు తీసుకునేది ఉంది. విత్తనాలు కావాలని అనేక మంది రైతులు సహకార సంఘాల చుట్టు ప్రదక్షణాలు చేస్తున్నారు.ఇప్పటికైన సంబందిత అధికారులు జిలుగు, జనుము విత్తనాలను త్వరగా తెప్పించాలని రైతులు కోరుతున్నారు.పచ్చిరొట్టు విత్తనాలైన జిలుగు,జనుము ఎన్ని వచ్చాయి ఎప్పుడు వచ్చాయి ఇంకా వస్తాయా అన్న విషయమై ఫోన్ ద్వారా సంప్రదించగా జిల్లా వ్యవసాయ అధికారి సురేష్‌ను సంప్రదించగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

**పచ్చిరొట్టు విత్తనాలు సరఫరా చేయాలి**
**నేరెళ్ల భూమారెడ్డి,రైతు వేదిక అధ్యక్షులు**
**జగిత్యాల జిల్లా**



జిలుగు,జనుము కొద్ది శాతం మాత్రమే వచ్చాయని 60 శాతం మంది రైతులకు అవసరం ఉన్నదని,ఇప్పటికే విత్తనాలు సాగు చేసే సమయం దాటిపోతుందని రైతులు ఎక్కువ శాతం పట్టిరొట్టు విత్తనాలు వాడుతున్నారని ప్రభుత్వం వెంటనే పచ్చిరొట్టు విత్తనాలు పంపిణీ చేయాలని పేర్కొన్నారు.

**పచ్చిరొట్టుతో భూమిలో కార్బన్ శాతం పెరుగుతుంది.**
**ఏలేటి శ్రీనివాస్‌రెడ్డి,రైతు భూపతిపూర్,**
**రాయికల్ మండలం**



భూమి పచ్చిరొట్టుతో కర్బన్ శాతం పెరిగి పంట అధిక దిగుబడి వస్తుందని,అందుకే రైతులు ఎక్కువ శాతం పచ్చిరొట్ట విత్తనాలు వాడటానికి ముందుకు వస్తున్నారని ప్రభుత్వం కొద్దిపాటి విత్తనాలే సరఫరా చేయడంతో సరిపోలేదని వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పచ్చిరొట్ట విత్తనాలు తెప్పించాలని కోరుతున్నారు.

**ఉన్నతాధికారులు స్పందించి పచ్చిరొట్టు విత్తనాలు త్వరగా తెప్పించాలి**
**సోమిరెడ్డి బుచ్చిరెడ్డి,రైతు బాలపెల్లి**



ఉన్నతాధికారులు త్వరగా స్పందించి,పచ్చిరొట్టు విత్తనాలు త్వరగా తెప్పించాలని కొద్ది మొత్తం సరఫరా కావడంతో 30 శాతం మంది కొనుగోలు చేశారని మిగితా రైతులకు అవసరం ఉన్నదని వర్షాలు పడకముందే త్వరగా తెప్పించాలని సమయం దాటిపోతే వరిపంట సాగు ఆలస్యం అవుతుందని ఇప్పటికైన త్వరగా తెప్పించాలని కోడి,మేక,పశువుల ఎరువుల రేటు ఎక్కువగా ఉన్నదని,రైతులు కొనలేకపోతున్నారని,పచ్చిరొట్ట విత్తనాలు త్వరగా తెప్పించి రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నారు.

**వ్యవసాయ అధికారులు స్పందించి పచ్చరొట్టు విత్తనాలు తెప్పించి రైతులను ఆదుకోవాలి**
**వేముల విక్రమ్‌రెడ్డి,**
**రైతు జైనా ధర్మపురి మండలం**



పచ్చరొట్టు విత్తనాలైన జనుము,జిలుగు మే 15వ తారీఖు లోపలే సరఫరా చేయాల్సి ఉండేదని ఇప్పటికే బాగా ఆలస్యం అయ్యిందని కొద్దిగా జనుము,జిలుగు రావడంతో రైతులకు ఏమాత్రం సరిపోలేదని ఇతర ఎరువులకు రేటు ఎక్కువగా ఉన్నదని త్వరగా జనుము,జిలుగుతో పాటు పిల్లి పెసర,అలినందలు తెప్పించి సరఫరా చేయాలని కోరుతున్నారు.

## గోదావరి బ్రిడ్జి వద్ద గోదావరి నదికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సిఎం కేసీఆర్



మొదటి పేజీ తరువాయి..

**గోదావరిఖని, ప్రభాతవార్త:** మంచిర్యాల నుంచి గోదావరిఖని వెళ్లే బ్రిడ్జిపై నుంచి గోదావరి నదికి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం మంచిర్యాల జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి కెసిఆర్ తిరుగు ప్రయాణం సమయంలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని గోదావరి నది బ్రిడ్జిపై ఆగి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌కు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మీనారాయణ, కుమార్ దీపక్‌లు ఘన స్వాగతం పలికారు. గోదావరి నదిలోకి పూలను జల్లి, హారతి ఇచ్చి సిఎం కెసిఆర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక రాష్ట్రంలో నిర్మించుకున్న సాగునీటి ప్రాజెక్టుల ఫలితంగా 365 రోజుల పాటు మండు టెండల్లోనూ గోదావరి నది సజీవంగా ఉండటం పట్ల సిఎం కెసిఆర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తదితరులున్నారు.

# ఊర చెరువు పండగలో అపశృతి



మొదటి పేజీ తరువాయి..

పదేళ్ల పండుగ సందర్బంగా 20 రోజుల పాటు ఘనంగా వేడుకలు చేపట్టి గ్రామాల్లో నూతనోత్సాహం నింపాలని సీఎం నిర్ణయించారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా 20 రోజులు పాటు ఏమెం చేయాలో షెడ్యూల్ తయారు చేసి పార్టీ శ్రేణులకు అప్పగించారు. ఇందులో భాగంగా గురువారం ఊర చెరువు పండుగలు నిర్వహించాల్సి ఉండగా కరీంనగర్ నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న మంత్రి గంగుల కమలాకర్ బావుపేట గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్బంగా మంత్రి గంగుల కమలాకర్ ఊర చెరువు పండుగకు హాజరై ఆ తరువాత స్థానిక కార్యకర్తల మాట మేరకు నాటు పడవలో బోటింగ్ చేసే ప్రయత్నం చేశారు. దీంతో నాటు పడవ నీటిలో ఓ వైపుకు వంగిపోవడంతో మంత్రి గంగుల కూడా నీటిలో పడిపోతున్న క్రమంలో అక్కడే ఉన్న పోలీసులు మంత్రి సురక్షితంగా కాపాడారు. కాగా ఈ చెరువులో నీరు అంతగా లేకున్నప్పటికి బురద నీటిలో కూరుకుపోగా నష్టం చవి చూడాల్సి వచ్చేదని, స్థానికులు అంటున్నారు. ఏది ఏమైనా మంత్రి గంగుల కమలాకర్ సేఫ్ కావడం మాత్రం పార్టీ వర్గీయుల్లో ఆనందాన్ని నింపింది.

# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి

**- సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదు**
**- శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ టి.భాను ప్రసాద్ రావు**
**- ఘనంగా సంక్షేమ సంబురాల వేడుకలు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం లబ్ధి చేకూరుస్తుందని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ టి.భాను ప్రసాద్ రావు అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం పెద్దపల్లిలోని నందన గార్డెన్స్‌లో నిర్వహించిన సంక్షేమ సంబురాలలో ప్రభుత్వ చీఫ్ విప్ భాను ప్రసాద్ రావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిలు పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసిన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ టి.భాను ప్రసాద్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సంక్షేమ సంబరాలను జరుపుకుంటున్నామని, ప్రజలంతా గత పరిస్థితులకు, ప్రస్తుతం జరుగుతున్న సంక్షేమానికి బేరీజు వేసుకొని చూసుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకం అందని ఇల్లు ఉండదని, పుట్టిన పిల్లల దగ్గర నుంచి ముసలి వారి వరకు వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ లబ్ధి చేకూర్చడం జరుగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను అధికారులు పారదర్శకంగా అర్హులకు అందేవిధంగా కృషి చేస్తున్నారని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా నిలుస్తుందని, ఐటి, పారిశ్రామిక రంగం అభివృద్ధితోపాటు అద్భుతంగా సంక్షేమ పథకాల అమలు చేయడం వల్ల దేశంలోనే తలసరి ఆదాయంలో మన తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు. సంక్షేమ సంబురాల సందర్బంగా నియోజక వర్గ పరిధిలోని 78లక్షల 60వేల నగదును వివిధ పథకాల కింద లబ్ధిదారులకు అందజేశారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో రెండో విడత గొర్రెల పంపిణీ యూనిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రారంభించి, ఆరు యూనిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్ పర్సన్ రేణుక, జడ్పిటిసిలు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## కవి సమ్మేళనంను విజయవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి..

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ సాహిత్య దినోత్సవం సందర్బంగా ఈనెల 11న నిర్వహించనున్న కవి సమ్మేళనంను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష కోరారు.ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు.ఈనెల 11వ తేదినా ఆదివారం తెలంగాణ అస్తిత్వం,తెలంగాణ ప్రగతి కవితాంశంతో కవి సమ్మేళనం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్‌లో సాయంత్రం 4.00 గంటల నుండి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇప్పటికే ఈ అంశంపై కవితలను ఆహ్వానించగా జిల్లా వ్యాప్తంగా మొత్తం 66 కవితలు వచ్చాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.కవి సమ్మేళనంలో కవిత పఠనం చేసిన కవులను ఈ కార్యక్రమంలో సన్మానించనున్నట్లు ఆమె తెలిపారు.కవితలు పంపిన కవులతో పాటు సాహిత్య అభిమానులు,ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.




# వన్యప్రాణి మాంసం పట్టివేత..

## ఒకరి అరెస్టు..కేసు నమోదు

**మల్హర్‌రావు, జూన్ 9, ప్రభాతవార్త**

అటవీ జంతువులను వేటాడుతున్నారనే పక్కా సమాచారం మేరకు శుక్రవారం మండలంలోని గాదంపల్లి గ్రామంలో వన్యప్రాణి అయిన కొండగొర్రె మాంసాన్ని విక్రయిస్తున్న గాదంపల్లి గ్రామానికి చెందిన రవీందర్‌ను అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి ఒక పల్సర్ ద్విచక్ర వాహనం, కత్తులు, ఉచ్చులను స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసినట్లు కొయ్యూర్ రేంజ్ అధికారి కిరణ్ కుమార్ తెలిపారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ.. వన్యప్రాణులకు ఎలాంటి ప్రమాదం కల్పించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో తాడిచర్ల సెక్షన్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, బీట్ అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య...

## - సింగిల్విండో చైర్మన్ శ్రీనివాస్

**చందుర్తి, ప్రభాతవార్త :**



ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని చందుర్తి సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వ హించారు. భారీ ర్యాలీ, బస్టాండ్ ప్రాంగణంలో మానవహారం నిర్వహించారు. విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సకల సదుపాయాలు, విశాలమైన తరగతి గదులు, ఆట మైదానం, త్రాగునీటి సౌకర్యంతో పాటు మరుగుదొడ్లు, కిచెన్ షెడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. విద్యతో పాటు మంచి పౌష్టికాహారం మధ్యాహ్న భోజనం ప్రభుత్వ పాఠశాలలో లభిస్తుందన్నారు. ఉదయం పూట అల్పాహారంగా రాగిజావ అందిస్తున్నారని, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించడంతో పాటు కంప్యూటర్ శిక్షణ అందిస్తూ విద్యార్థులను ఆధునిక ప్రపంచ స్థాయి పోటీ పరీక్షలకు ఉపాధ్యాయులు కృషితో సన్నద్ధం చేస్తున్నారన్నారు. మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షితులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన, అపార అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన లభిస్తుందని, తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో తమవంతు కృషిచేయాలన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులతో పాటు రవాణా ఖర్చులు కూడా తల్లిదండ్రులకు భారంగా మారుతున్నాయని, గ్రామాల్లో 100 శాతం పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించేలా చూడాలని, ప్రైవేటు పాఠ శాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరు గైన విద్య ఉపాధ్యాయులు అందిస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో మెరుగైన విద్యను అందించాలనే లక్ష్యంతో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులతో పాటు ఇంగ్లీష్ మీడియం విద్యాబోధన అందిస్తున్నారని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ మెంబర్ బత్తుల కమలాకర్, విద్యా కమిటీ అధ్యక్షులు మెంగని శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు బోయినపల్లి తిరుపతి, విక్కుర్తి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నెంబరు ప్లేట్ లేని ట్రాక్టర్లపై కఠిన చర్యలు

## - ఎస్ఐ రమేష్

**చందుర్తి, ప్రభాతవార్త :**




నెంబరు ప్లేట్ లేని ట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ అన్నారు. చందుర్తి మండలం గత మూడు రోజులుగా నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో 513 ట్రాక్టర్లు, ట్రాలీలను గుర్తించడం జరిగిందన్నారు. ఇకపై నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై తిరిగే ట్రాక్టర్లపై చీటింగ్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు జిల్లాలో రిజిస్ట్రేషన్, నెంబర్ ప్లేట్ లేకఉండా రోడ్ల మీద తిరుగుతున్న ట్రాక్టర్స్, ట్రాలీలపై గత మూడు రోజులుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 513 వాహనాలను గుర్తించి అట్టి వాహనదారులకు జరిమానా విధించి, ట్రాక్టర్ డ్రైవర్లకు అవగాహన కల్పించి నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇకపై నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడిపినా నంబర్ ప్లేట్ దాచినా లేదా కొన్ని నంబర్లు తొలగించినా చీటింగ్ కేసు నమోదు చేస్తామని ఎస్పీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారన్నారు. జిల్లాలో నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్నారని వీరికి చెక్ పెట్టడానికి జిల్లాలో ఐదవ తేదీ నుండి 8వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ట్రాక్టర్స్ డ్రైవర్స్ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిత్యం తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఇష్టారీతిన ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ వేగంగా నడుపుతూ తోటి వాహనదారులకు, ప్రజలకు, పాదచారులను భయభ్రాంతులకు గురిచేసినా, మైనర్ డ్రైవింగ్ చేసినా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సహకారి సంఘాల బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

## ఎమ్మెల్సీ భాను ప్రసాదరావు,ఎమ్మెల్యే దాసరి మనోహర్,కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కొండూరు రవీందర్రావు





**ఎలిగేడు,ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వ సహకార సంఘాలను బలోపేతం చేయడానికి ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్పు తానుపర్తి భాను ప్రసాదరావు, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు అన్నారు. శుక్రవారం ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో 60 లక్షల సహకార బ్యాంకు నిధులతో నిర్మించిన నూతన సహకార బ్యాంకు భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, కేడిసిసి బ్యాంక్ చైర్మన్‌లు మాట్లాడుతూ గ్రామాల్లో రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి 40 సంవత్సరాల క్రితం ఏర్పడ్డ సహకార బ్యాంకు వ్యవస్థ అంచలంచెలుగా ఎదిగి 36 బ్యాంకులో ఉన్న వ్యవస్థ 72 శాఖలుగా విస్తరించింది అన్నారు. సహకార సంఘాల్లో కొత్తగా 4000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని స్వయం ఉపాధి లోన్లు ఎస్బిఐ బ్యాంకుల కన్నా సహకార బ్యాంకుల్లోనే ఎక్కువ ఇచ్చామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో కొనుగోలు చేయని విధంగా వరి కొనుగోలు చేస్తూ దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సహకరించకున్నా రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం రైతుల పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తూ ఉన్న కొంతమంది ప్రతిపక్ష నాయకులు పనిగట్టుకుని ప్రభుత్వాన్ని విమర్శలు చేస్తున్నారని ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. కాంగ్రెస్ బిజెపి పాలిత రాష్ట్రల్లో రైతులకు కనీసం మద్దతు ధర చెల్లించడంలో విఫలం చెందారని విమర్శించారు. సహకార సంఘాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడిందని అది తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సాధ్యమైంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజనర్స య్య, సర్పంచి గొల్లె కావేరి భూమేష్, సింగిల్విండో చైర్మన్లు పుల్లూరి వేణుగోపాలరావు, గోపు విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ సావిత్రమ్మ, వైస్ చైర్మన్ కేడీసీసీ బ్యాంకు పింగళి రమేష్, కేడీసీసీ బ్యాంక్ సీఈవో సత్యనారాయణ, పెద్దపల్లి డిసిఓ విచల్ బోస్ డిడిఓ నాబార్డ్ కరీంనగర్ జయప్రకాష్, ధూళికట్ట బ్యాంక్ మేనేజర్ రమేష్, గర్రెపల్లి చైర్మన్ సందీప్‌రావు, కేడిసిసి డైరెక్టర్ చిన్నబొంకూరు సింగిల్ విండో చైర్మన్ మోహన్‌రావులతో పాటు సర్పంచులు, ఎంపీటీసీలు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల మంజూరు పట్ల బిజెపి నేతల హర్షం

## - ప్రధాని నరేంద్రమోడీ, బండి సంజయ్ చిత్రపటానికి పాలాభిషేకం

**వేములవాడ, ప్రభాతవార్త :**



రాజన్న సిరిసిల్ల జిల్లాకు మెడికల్ కళాశాల మంజూరు పట్ల హర్షం వ్యక్తం భారతీయ జనతా పార్టీ మండల, రూరల్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద దేశ ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమన్నారు. జిల్లాకు మెడికల్ కళాశాల మంజూరుకు కృషిచేసిన బండి సంజయ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ రేగుల సంతోష్‌బాబు, బిజెపి రూరల్ మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి, పిన్నింటి హన్మాండ్లు, పరమేష్, వివేక్‌రెడ్డి, రామతీర్థపు హరీష్, గొల్లపల్లి వెంకటేష్, నామాల శేఖర్, మల్లారం తిరుపతి, సగ్గు రాహుల్, పర్శరాం, వెంకటేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎండోమెంట్ ప్రీమియర్ లీగ్ విజేతగా రాజన్న ఆలయ జట్టు...

**వేములవాడ, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రీమియర్‌లీగ్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో చక్కని ప్రతిభ కనబరిచి వేములవాడ దేవస్థానం జట్టు విజేతగా నిలిచింది. తెలంగాణ దశాబ్ది ఉత్స వాల్లో భాగంగా శుక్రవారం హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర వ్యాప్త ఎండోమెంట్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లో హైదరాబాద్ హెడ్ ఆఫీస్ జట్టుపై గెలుపొంది ఆ తర్వాత రంగారెడ్డి ఉమ్మడి జిల్లా జట్టుపై ఫైనల్‌లో ఘన విజయం సాధించారు. ఈ విజయాన్ని రాజరాజేశ్వరస్వామి దేవస్థాన యూనియన్‌కు అంకితం చేస్తున్నట్లు జట్టు సభ్యులు తెలిపారు. గెలుపొందిన రాజన్న ఆలయ టీమ్‌ను ఈవో కృష్ణప్రసాద్ అభినందించారు.

# వచ్చే నెల నుంచి వికలాంగులకు 4116 రూపాయలు

## - జడ్పిటిసి గుండం నర్సయ్య

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**



దశాబ్ధి ఉత్స వాల్లో భాగంగా వికలాంగుల సమస్యలు తెలిసిన బిడ్డగా సిఎం కెసిఆర్ వికలాంగుల సమస్యలను, అవసరాలను గుర్తించి వారికి అందించే పెన్షన్‌ను 3,116 నుంచి 1000 రూపాయలు పెంచి వచ్చే నెల నుంచి వికలాంగులకు 4116 రూపాయలను అందజేస్తామని సిఎం కెసిఆర్ ప్రకటించడంతో జడ్పిటిసి గుండం నర్స య్య హర్షం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నారని, సంక్షేమ పథకాలలో దేశానికి తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్‌గా నిలుస్తుందని, ఈ సాహసోపేత నిర్ణయం తీసుకున్న సిఎం కెసిఆర్‌కు వికలాంగుల తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.

# ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిపై కేసు నమోదు

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**



నామాపూర్ గ్రామానికి చెందిన గొడుగు శ్రావణ్ తండ్రి భద్రయ్య వయస్సు 25 సంవత్స రాలు కలిగిన వ్యక్తి తన గ్రామంలో కుల సంఘం చిట్టీలో డబ్బులు తీసుకొని వాటిని కట్టమన్నందుకు గొడవ పడి వారిని బెదిరించాలనే ఉద్దేశ్యంతో ముస్తాబాద్‌లోని రాజీవ్ చౌక్ వద్ద పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించగా, అతనిపై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని ముస్తాబాద్ ఎస్ఐ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. సంఘటన స్థలానికి తక్షణమే సిబ్బందితో చేరుకొని సమయస్ఫూర్తితో వ్యవహరించి, అతనిని వారించి అదుపులోకి తీసుకోవడంతో అతడు బ్రతికి బట్ట కట్టాడని, లేదంటే విషాద సంఘటన జరిగేదని స్థానికులు తెలిపారు.

కోరుట్ల వార్త

# ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి బట్ట సంచులను పంపిణీ చేయించిన బొద్దుల లక్ష్మణ్

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం ర్యాకల్‌దేవ్‌పల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు బట్ట సంచులను అందించాలని స్థానిక నాయకులు కేసిఆర్ సేవాదళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పద్మశాలి సంఘం తెలంగాణరాష్ట్ర ఉపాధ్యక్షులు జూలపల్లి మండల జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ని కోరగా వెంటనే స్పందించి కేసీఆర్ సేవాదళం నాయకుల ద్వారా వారికి బట్ట సంచులను అందించడం జరిగింది. ఈ సందర్భంఆ నాయకులు మాట్లాడుతూ ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలను అపడానికి,ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడానికి యువ నాయకుడు బొద్దుల లక్ష్మన్ బట్ట సంచులను కుట్టించి పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం అని,ఇట్టి మహోత్తర కార్యక్రమాన్ని చేస్తున్న బొద్దుల లక్ష్మణ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు కూడా తమ ఆరోగ్యాన్ని, భూమాతను కాపాడుకోవడానికి ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలని, అందరు బట్ట సంచులనే వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేసిఆర్ సేవాదళం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు బింగి రాజు,



ప్రధాన కార్యదర్శి చాతళ్ళ కాంతయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్, జిల్ల నాయకులు అమరగాని శ్రీనివాస్‌గౌడ్,తీట్ల శ్రీనివాస్, రజిత, లచ్చయ్య, బూత్కురి పద్మ, చిలుమల రమ, గౌరు బిమమ్మ, వేల్పుల లతశ్రీ, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గీతా కార్మికులకు రుణాలు ఇవ్వాలని గీతా కార్మికులు తాటిచెట్టి ఎక్కి నిరసన

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



బీసీ కులాలకు ప్రభుత్వమిచ్చే లక్ష రూపాయల సబ్సిడీ రుణం గీతా కార్మికుల కూడా ప్రభుత్వం వర్తింప చేయాలని కోరుతూ మండల కేంద్రంలో శుక్రవారం గీతా కార్మికులు తాటిచెట్టి ఎక్కి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గీతా కార్మికులు మాట్లాడుతూ ప్రస్తుతం కులవృత్తి అంతరించి పోతుందని ఎందరో గీతా కార్మికులు కులవృత్తి లేక రోడ్డు మీద పడ్డారు,తాడి చెట్ల మోగి పురుగు సోకి తాటిచెట్లు అంతరించి పోతున్నాయని విచారం వ్యక్తం చేశారు. గీతా కార్మికుల పిల్లలు చదువుకొని వృత్తిని పనిచేయ లేక ఏ పని దొరకి ఇబ్బంది పడుతున్నారు. అన్ని కులాలకు కుల వృత్తుల కోసం సభ్యులు ఇచ్చినట్టే మా గౌడ కులస్థులకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతమిచ్చే రుణాలలో లక్ష రూపాయలు గౌడ కులస్థులకు ఇచ్చి ఆదుకోవాలని లేనిచో గీతా కార్మికులం ఏకమై ఉద్యమం చేయకతప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో గీతా కార్మికులు మెట్టురవి,పొట్యాల మొండయ్య, భూషనవేణ లక్ష్మయ్య,బొబ్బిలి రాజయ్య, కలవల రాజయ్య, బొబ్బిలి శ్రీనివాస్, నరసయ్య, కలువల శ్యామ్, నవీన్, వినయ్, సాగర్ తదితరులు ఉన్నారు.

# భోజనం ప్యాకెట్లు, పండ్లు, దుస్తువుల పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



జడ్పిటిసి కందుల సంధ్యారాణి జన్మదినం సందర్భంగా రామగుండం నియోజక వర్గంలోని పలు ప్రాంతాలలో స్వచ్ఛ సేవా కార్యక్రమాలు, అన్నదానాలు, రోగులకు పండ్లు, దుస్తువులు పంపిణీ చేశారు. రామగుండం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దాదాపు 200 మంది పేషంట్లకు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆర్గనైజేషన్ ద్వారా పండ్లు పంపిణీ చేసి, రోడ్లపై కాలం వెల్లదీస్తున్న నిరుపేద నిస్సహాయకులకు సేవా కార్యక్రమంలో భాగంగా అన్నదానం నిర్వహించారు. శివాజీనగర్‌లో నివసిస్తూ డయాలసిస్ భారీన పడిన వ్యక్తికి 25 కిలోల రైస్ బ్యాగ్‌తోపాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. రామగుండంలోని తబితా ఆశ్రమంలోని పిల్లలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గడప శ్రీకాంత్, బూడిద హర్ష, రేణికుంట్ల నరేందర్, వెంకటేష్, నరేష్, సంతోష్, శ్రావణ్, బబ్లూ, ప్రశాంత్, చాణిక్య తదితరులున్నారు.

# అర్హులైన బిసి కులవృత్తుల వారికి లక్ష రూపాయలు అందిస్తాం

## - ఎంపిపి శరత్ రావు - సంక్షేమ ఉత్సవాల్లో కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ

ముస్తాబాద్, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సంక్షేమ ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి ఎంపిపి జనగామ శరత్ రావు ముస్తాబాద్ మండల లబ్ధిదారులు 32 మందికి కల్యాణ లక్ష్మి, ఇరువురికి షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. సంక్షమ్త పథకాల్లో దేశంలోనే అగ్రగామిగా విరాజిల్లుతున్న తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన బిసి కులవృత్తిదారులకు ఒక లక్ష రూపాయలు బ్యాంక్ లింకేజీ లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందించనున్నామని, సంక్షేమ ఉత్సవంలో భాగంగా లాంఛనంగా ప్రారంభించామని, త్వరలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి లక్ష రూపాయలు అందిస్తామని, ఈ నెల 20వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టేస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, జడ్పిటిసి గుండం నర్సయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, పడిగే ఆంజనేయులు, తాడేపు ఎల్లం, కొండ శ్రీనివాస్ గౌడ్, గాండ్ల సుమతి, మండల ప్రజాప్రతినిధులు, మండల స్థాయి, జిల్లా స్థాయి అధికారులు తదితరులున్నారు.

# నెంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లపై చీటింగ్ కేసు నమోదు చేస్తాం

ముస్తాబాద్, ప్రభాతవార్త.



జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ఎస్ఐ వెంకటేశ్వర్లు మండలంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నెంబర్ ప్లేట్ లేకుండా, రిజిస్ట్రేషన్ నెంబర్ లేకుండా రోడ్లపై తిరుగుతున్న ట్రాక్టర్లు ఆపి నెంబర్లను రాపించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ నెంబర్ లేకుండా నెంబర్ ప్లేట్లు లేకుండా, నెంబర్ ప్లేట్ కనపడకుండా వంచినా, నెంబర్లు కనబడకుండా చేసి రోడ్లపైకి ట్రాక్టర్ గానీ, ట్రాక్టర్ ట్రాలీలు గానీ వచ్చినట్లయితే చీటింగ్ కేసు నమోదుర చేస్తామని హెచ్చరించారు.

# నేడు లింగంపేటకు లక్ష్మీనరసింహరావు రాక

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చల్మెడ వైదనయ విజ్ఞాన సంస్థ అధినేత చెలిమెడ లక్ష్మీనరసింహరావు శనివారం విచ్చేస్తున్నట్లు సింగిల్విండో చైర్మన్ జలగం కిషన్‌రావు, ఎంపిటిసి రమేష్‌రావులు శుక్రవారం తెలిపారు. గ్రామంలో ఇటీవల ఇంటింటా వైద్య శిబిరానికి సంబంధించి సర్వే నిర్వహించగా ఇందులో భాగంగా గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మాజీ ఎమ్మెల్యేను గృహ నిర్బంధం చేసిన పోలీసులు

ఎలిగేడు,ప్రభాతవార్త :

తెలంగాణ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖరరావు శుక్రవారం మంచిర్యాల జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి వస్తున్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే పిసిసి ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణారావును సుల్తానాబాద్ సిఐ ఇంద్రసేనారెడ్డి,జూలపల్లి ఎస్సై ఏ.వెంకటకృష్ణలు,శివపల్లిలోని ఆయన స్వగృహంలో ముందస్తు గృహనిర్బంధం చేశారు.

# కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మంచిర్యాల కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి, బహిరంగ సభకు శుక్రవారం ముఖ్యమంత్రి కెసిఆర్ వచ్చిన నేపథ్యంలో సబ్బితం గ్రామంలోని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి ప్రసాద్, నాయకులు కందుల అశోక్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కీర్తి హరీష్‌నుపోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలలో విశ్వాసం, నమ్మకం కొల్పోతున్న స్థానిక ఎమ్మెల్యేలను రక్షించేందుకు ఈ పర్యటన ఉపయోగపడుతుంది తప్ప ప్రజల కోసం ఏ మాత్రం కాదని, నియోజక వర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూం కానీ, దళితులకు మూడు ఎకరాల భూమి కానీ ఇవ్వరని, కానీ శంకుస్థాపనల పేరుతో ప్రజలలో ప్రచారం చేసుకుంటున్నారు తప్ప ప్రజలకు ఏ ఒక్క సంక్షేమ పథకాలు అందడం లేదని అన్నారు. రానున్న రోజుల్లో కెసిఆర్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

# పాండునాయక్ కుటుంబానికి అండగా ఉంటాం

డిండి, జూన్ 8 ప్రభాతవార్త

గురువారం జరిగిన చెరువుల పండుగ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గం, దాసరి నెమిలిపూర్ గ్రామానికి చెందిన వద్త్య పాండు నాయక్ ప్రమాదంలో మరణించడంపట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సంతాపాన్ని ప్రకటించారు. వారి కుటుంబసభ్యులకు సీఎం తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అభ్యర్థన మేరకు వారి కుటుంబానికి ఐదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను సీఎం ప్రకటించారు. దేవరకొండ శాసనసభ్యులు రవీంద్రకుమార్, డిండి మండల భారాస అధ్యక్షులు, రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వరరావు గార్లు ప్రభుత్వ ఆసుపత్రిలో పాండు నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# జగిత్యాల వార్త

## అంగన్వాడీ కేంద్రాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు

**అన్నప్రాసన, బడిబాట, శ్రీమంతాలు తదితర కార్యక్రమాలు**

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 3వ తేది నుండి 12వ తేది వరకు అంగన్వాడీ



కేంద్రాలలో అన్నప్రసాన,అంగన్వాడీ బడిబాట,కిషోర బాలికలకు హెల్త్,న్యూట్రిషన్ పర్సనల్ హైజీన్,ఎడ్యుకేషన్,లోకల్ మిల్లెట్స్ గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా గర్భిణీలకు, శ్రీమంతాలు, హరితహారం, ప్లాంటేషన్, న్యూట్రిగార్డెన్, అన్నప్రాసన, అక్షర్యాభాసంపై అవగాహన కల్పించారు.శనివారం రాఘవపట్నం గ్రామంలో 4వ అంగన్వాడీ కేంద్రంలో బడిబాట 2 ప్లస్ పిల్లల సందర్శించి వారికి పూర్వ ప్రాథమిక విద్య అవగాహన కలిగించి పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పులి జలజ,సింగిరెడ్డి రమ,అనుమండ్ల స్వప్న,వుటుకూరి రమాదేవి,అంగన్వాడీ ఆయ శోభ,ఆశవర్కర్లు రాధ,మల్లేశ్వరి,పిల్లలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా వైస్ ఎంపిపి జన్మదిన వేడుకలు

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వైస్ ఎంపిపి ఆవుల సత్యం జన్మదిన వేడుకలను శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొల్లం రమేష్,బిఆర్ఎస్ నాయకులు రవీంధర్, వీరస్వామి, రాంచందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గోపరపల్లిలో బడిబాట కార్యక్రమం

*ఓదెల, ప్రభాత వార్త:*



శుక్ర వారం జడ్ పిహెచ్ఎస్ కొలనూర్ ప్రధానో పాధ్యాయులు, మండల ఎంఈవో ఆరెపల్లి రాజయ్య, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయులు కె. మల్లయ్య, గోపరపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో గోపరపల్లిలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాల లోని సౌకర్యాలను, 2 జతల యూనిఫాంలు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, కె. యాన్ ఫెసిలిటి, ఎండిఎం భోజనం, లైబ్రెరీ, సైన్స్ ల్యాబ్, క్రీడ వసతులు, ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ ల గురించి తెలుపుతూ విద్యార్థిని విద్యార్థులు కొలనూర్ పాఠశాలలో చేరే విధంగా విద్యార్థులను తల్లిదండ్రులను మోటివేట్ చేశారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

**ప్రతిరోజు అధికారులు పనులు పరిశీలించాలి**

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల





పట్టణ తీన్‌ఖని దగ్గర రూ.20 లక్షల నిధులతో ఉర్దూ ఘర్ రీడింగ్ రూమ్ నిర్మాణానికి శంకు స్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో మైనార్టీ ఆడబిడ్డలకు 1400 మందికి షాది ముబారక్ చెక్కులు అందించామని అన్నారు. మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మైనార్టీల గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను,వసతి సౌకర్యాలు అందిస్తు న్నామని అన్నారు.మజీద్ షాది ఖానా ఖబరస్తాన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేశామని గుర్తు చేశారు.మైనార్టీ విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్షిప్ ద్వారా విదేశి విద్యకు రూ.20 లక్షలు ఇస్తున్నామని అన్నారు. ఇమామ్, మౌజములకు పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ మాత్రమేనని అన్నారు. తీన్‌ఖనీ నుండి జామా మజీద్ ఎస్‌కె ఎన్ఆర్ డిగ్రీ కళాశాల వరకు బిటి రోడ్డు వేయడం జరిగిందని అన్నారు. అన్నివర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ పంబాల రామ్‌కుమార్, మైనార్టీ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్



ముజాహిద్, కో ఆప్షన్ రియాజ్ మామ,మిమ్ పట్టణ అధ్యక్షులు నదీమ్,మైనార్టీ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్టీయు ఆవిర్భావ దినోత్సవం

*జగిత్యాల,ప్రభాతవార్త :*



జగిత్యాలలో ఘనంగా ఎస్టీయు ఆవిర్భావ దినోత్సవం జరిగింది. శుక్రవారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో గల ఎస్టీయు భవన్‌లో సంఘ పతాక ఆవిష్కరణ చేపట్టారు.అనంతరం ఎస్టీయు సంఘ ఫౌండర్ ముద్దున్ మోయినుద్దీన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.జిల్లా అధ్యక్షులు బైరం హరికిరణ్ మాట్లాడుతూ 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకొని దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న శుభవేళ విద్యాశాఖ సమస్యల నిలయంగా మారిందని ఉపాధ్యాయ సమస్యలు అంతకంతకు పేరుకుపోతున్నాయని పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పదోన్నతులు కేవలం ఉపాధ్యా యులకు మాత్రమే పదోన్నతుల కోణంతో కాక విద్యాశాఖ బలో పేతానికి ఉపయోగం అని ప్రభుత్వం గుర్తెరగాలని ప్రభుత్వాన్ని కోరారు.జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ శంకర్ మాట్లాడుతూ తక్షణమే పెండింగ్ బకాయిలు చెల్లించాలని,పాఠశాలల్లో సర్వీస్ పర్సన్స్ నియమించాలని,నూతన పిఆర్సీ కమిటీ ఏర్పాటు చేసి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.సిపిఎస్ రద్దు చేయాలని ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి మేకల ప్రవీణ్,బండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## లక్షా ఆర్థిక సహాయాన్ని ఎలాంటి షరతులు లేకుండా అందించాలని ప్రభుత్వ విప్‌కు వినతి

*వీణవంక, ప్రభాత వార్త:*



సిఎం కేసీఆర్ అల్పా సంఖ్యాక వెనుకబడిన తరగతుల వారికి వయస్సుతో పాటు ఆదాయ నిబంధన షరతులు లేకుండా లక్షా ఆర్థిక సహాయం కాకుండా దళిత బంధు తరహాలో ప్రభుత్వం అందించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కి శుక్రవారం వీణవంక మండలంలోని మామిడాలపల్లి గ్రామంలో రాష్ట్ర రజక సంఘం అధ్యక్షులు పూసాల సంపత్ కుమార్, మండల నాయి బ్రహ్మణ సంఘం అధ్యక్షులు సముద్రాల బిక్షపతి, మండల రజక సంఘం అధ్యక్షులు బిక్షపతిలు వినతి పత్రాన్ని అందజేశారు.

## మనవరాలుతో కలిసి అమరుల స్థూపం సందర్శించిన ఎమ్మెల్యే

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణంలో అమరవీరుల స్థూపం పార్కును ఎమ్మెల్యే మనువరాలు ఆధ్య,నాయకులతో కలిసి సందర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం పార్క్‌కి వచ్చిన సందర్శకులతో మాట్లాడుతూ పార్కును పట్టణ ప్రజలు ఉపయోగించుకోవాలని,మంచి ఆహ్లాద వాతావరణం, పచ్చదనం ఏర్పాటు చేయడం జరిగిందని,ఓపెన్ జిమ్‌సైతం ఇటీవల ప్రారం భించడం జరిగిందని,ప్రతి ఒక్కరు పార్కు ఉపయోగించుకోవాలని అన్నారు. వెంట కౌన్సిలర్ శివకేసరిబాబు,నాయకులు గిరి, వంశీబాబు,కూతురు శేఖర్,తదితరులు ఉన్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యేను కలిసిన మేదరి సంఘం నాయకులు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా మేదరి సంఘం నాయకులు శుక్రవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి బిసి కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కులాలకు ముఖ్యమంత్రి లక్ష రూపాయలు సబ్సిడీ ఆర్థిక సహాయం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మేదరి సంఘం అధ్యక్షులు ఇందూరి గంగాధర్,రాయికల్ మండల అధ్యక్షులు చిలువేరి సురేష్,రాయికల్ పట్టణ అధ్యక్షులు లచ్చయ్య,చిలువేరి మల్లేషం, రాజయ్య, అశోక్,లక్ష్మినర్సయ్య,రామాజీపేట్ భూపతిపేట్, ధర్మాజీపేట్, వీరాపూర్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**-- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**

*వీణవంక, ప్రభాత వార్త:*

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శుక్రవారం వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వ నిధుల నుండి 30 లక్షలు మంజూరు కాగా ఇటీవలే నిర్మాణం పూర్తి కావడంతో దీనిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జడ్పి చైర్మన్ విజయ, వీణవంక మండల ప్రజా ప్రతినిధులతో కలిసి



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామాలన్ని ఆదర్శంగా ఉండాలనే లక్ష్యంతో అనేక నిధుల కేటాయింపుతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ గ్రామాల అభివృద్ధి కి బిఆర్ఎస్ ప్రభుత్వం పాటు పడుతుందని వివరించారు. కావున సిఎం కేసీఆర్ కు నాతో పాటు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ మావురపు విజయ భాస్కర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, సర్పంచులు బండ సుజాత కిషన్ రెడ్డి, కొత్తిరెడ్డి కాంతా రెడ్డి, గంగాడి సౌజన్య తిరుపతి రెడ్డి, ఎంపిటిసిలు మూల రజిత పుల్లారెడ్డి, సంజీవ రెడ్డి, ఎంపివో ప్రభాకర్, ఉప సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, వార్డు సభ్యులు, రెవెన్యూ అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష నాయకుల ముందస్తు అరెస్టు

*ఓదెల, ప్రభాత వార్త:*



మంచిర్యాలలో జరుగుతున్న కార్యక్రమానికి హాజరవుతున్న సిఎం కేసీఆర్ వారి మీటింగ్ కు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఓదెల మండలంలోని కాంగ్రెస్, సిపిఐ, బిజెపి నాయకులను ముందస్తుగా ఎస్ఐ రామకృష్ణ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... ఇలాంటి అక్రమ అరెస్టులు సరైనవని కాదని సిఎం కేసీఆర్ మీరు గొప్పగా అభివృద్ధి చేసి ఉంటే పరిస్థితి వచ్చేదా అని వారు హెచ్చరించారు. మంచిర్యాలకు హెలికాప్టర్ లో వెళ్తున్నప్పుడు మేము మిమ్మల్ని ఎలా అడ్డుకుంటామని అరెస్టులు చేపిస్తున్నావని ప్రశ్నించారు. అరెస్టు అయిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబాల కొమురయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు గోశిక రాజేశం, సిపిఐ మండల కార్యదర్శి కోడం స్వామి, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు శనిగరపు రమేష్, రూపురెడ్డి ఆదిరెడ్డి, అనిల్ రావు, దాత రాకేష్, నల్లగోని వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గుంపులలో ఆరు తులాల బంగారం చోరీ

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండలంలోని గుంపుల గ్రామంలో గుర్తు తెలియని దొంగలు ఆరు తులాల బంగారం చోరీ చేశారని పోత్కపల్లి ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంపుల గ్రామంలో దుమ్మని వెంకటేశం (44) తండ్రి రాజయ్య. అతను తన బంధువుల పెండ్లికి తన భార్యతో గురువారం రాత్రి ఇంటికి తాళం వేసి వెళ్ళగా శుక్రవారం ఉదయం గుంపుల గ్రామానికి వెళ్ళి నుండి తిరిగి వచ్చి చూసేసరికి తన ఇంటి యొక్క తలుపులు పగలగొట్టి ఇంట్లోకి వెళ్ళి ఇంట్లో గల బీరువాలో గల 6 తులాల 8 గ్రాములు బంగారం అలాగే కొంత నగదును గుర్తు తెలియని దొంగలు దొంగలించారని తెలిపారు. అతని ఫిర్యాదు మేరకు పోత్కపల్లి ఎస్ఐ రామకృష్ణ కేసు నమోదు చేసి వెంటనే రామగుండం నుండి క్లూస్ టీమ్ పిలిపించి వేలిముద్రలు సేకరించారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని ఎస్ఐ రామకృష్ణ చెప్పారు. మండలంలోని గ్రామాల ప్రజలు అపరిచిత వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే 100 నెంబర్ కు డయల్ చేయాలని ఈ సందర్భంగా సూచించారు

## నిర్మల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ పథకం

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా 23.75 కోట్ల రూపా యలు కేటా యించడం జరిగింది. ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కింద 50 పడకలతో ఎమర్జెన్సీ వార్డును ఏర్పాటుచేసి రోగులకు అత్యవసర అత్యాధునిక వైద్యాన్ని అందించేవిధంగా ఈ నిధులను కేటాయించడం జరిగింది. 50 పడకల క్రిటికల్ కేర్‌బ్లాక్‌లో అవసరమైన పరికరాలను తీసుకువచ్చి ప్రజలకు అందుబాటులో వైద్యాన్ని ఉంచడం జరుగుతుంది. నిర్మల్ జిల్లా ప్రజలకు అడగకముందే ప్రధాని నరేంద్రమోదీ కోట్ల రూపాయలు నిర్మల్ జిల్లా ప్రజలకు కేటాయించినందుకు జిల్లా ప్రజల తరపున నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలిపారు

## బడిబయట పిల్లలులేని గ్రామం చేయాలి

**-జిల్లా సెక్టోరల్ అధికారి కె.అశోక్‌రెడ్డి**

*మానకొండూర్, ప్రభాతవార్త :*



పల్లెల్లో బడి బయట పిల్లలులేని గ్రామాలు చెయ్యాలని జిల్లా సెక్టోరల్ అధికారి అశోక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లా సెక్టోరల్ అధికారి కె.అశోక్‌రెడ్డి మానకొండూర్ గ్రామంలో పర్యటించారు. విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం బడిబయట పిల్లలు లేకుండా చూసుకోవాలన్నారు. పిల్లల అందర్ని బడిలో చేర్పించాలని ప్రతిఒక్కరు బాధ్యత వహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవం గల ఉపాధ్యాయులు, మౌళిక వనరులు, ఉచితవిద్య, యూనిఫామ్, టెక్స్ బుక్స్, మధ్యాహ్న భోజనం సదుపాయాలను ప్రభుత్వం అంద జేస్తుందని తెలిపారు. ఈవిద్యా సంవత్సరం నుండి నోట్‌బుక్స్, అల్పాహారం, రాగిజావా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కంప్లెక్స్ హెచ్ఎం డి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :*



నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏడీఏ మనోహర్ హెచ్చరించారు. శుక్ర వారం మండలం లోని పలు విత్తన, ఎరువు దుకాణాలను తనిఖీ చేశారు. పలు కంపెనీ విత్తనాల నమూనా ప్యాకెట్లను సేకరించి మొలక శాతం తెలుసు కునేందుకు సీడ్ టెస్టింగ్ ల్యాబ్ హైదరా బాద్‌కి పంపించనున్నట్లు ఆయన తెలిపారు. షాపుల్లో అందుబాటులో ఉన్న పత్తి,మొక్కజొన్న, వరి, ఇతర పంటల విత్తనాల ప్యాకెట్లు, పురుగు మందులను పరిశీలించారు. పలు షాపుల్లో తనిఖీలు నిర్వహించి రికార్డులు, విత్తనాల విక్రయాల అనుమతులు, కంపెని గుర్తింపును అడిగి తెలుసుకున్నారు. ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు విత్తనాల విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని అన్నారు. నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దని, లైసెన్స్ గల షాపుల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద మేలైన విత్తనాలు కొనుగోలు చేసి బిల్లు తీసుకోవాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి నాణ్యతలేని విత్తనాలు విక్రయిస్తే డీలర్లపై చట్టప్రకారం చర్యలు తీసకుంటామని హెచ్చరించారు. రైతులు విత్తనాల కొనుగోలు విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే మండల వ్యవసాయాధికారి రామకృష్ణను సంప్రదించాలని కోరారు. ప్రతీ డీలర్ పిసి మరియు ఇన్వాయిస్ తప్పకుండా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రామకృష్ణ, డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

## సర్కారు బడుల్లోనే మెరుగైన విద్య

**-మన్నెంపల్లి సర్పంచ్ మేడి అంజయ్య..**

*తిమ్మాపూర్,ప్రభాత వార్త:*



సర్కారు బడుల్లోనే మెరుగైన విద్య అభిస్తుందని మన్నెంపల్లి సర్పంచ్ మేడి అంజయ్య అన్నారు.మండలంలోని మన్నెంపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు చేపట్టిన బడి బాట అవగాహన ర్యాలీలో ఆయన పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...ప్రైవేటు పాఠశాల్లో కంటే ప్రభుత్వ పాఠశాల్లో మెరుగైన విద్య బోధన లబిస్తుందని,ప్రైవేటుకు ధీటుగా బోధన ప్రారంభించడం జరిగిందన్నారు.విద్యార్థులకు ఆంగ్ల బోధనతో పాటు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువు కునే విద్యార్థులకు రెండు జతల యూనిఫాం,పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందిస్తున్నామని వెల్లడించారు,పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడి అంజయ్య,ప్రధానోపాధ్యాయులు గర్కుర్తి రవీందర్,ఎస్.యంసి చైర్మన్ గుంటి భాస్కర్,ఉపాధ్యాయులు పార్ధసారథి,సునీత,మహిపాల్ రెడ్డి ,సిఆర్పీనాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాల క్యాలెండర్ ఆవిష్కరణ

*తిమ్మాపూర్:*



తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ గురుకుల ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ (టీఈజీజీపీఏ)ఆద్వర్యంలో రూపొందించిన దశాబ్ది క్యాలెండర్‌ను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు తెలంగాణలో భాగంగా వివిధ సామాజిక వర్గాలందరికి నాణ్యమైన విద్య అందించేందుకు సీయం గురుకులాలను ప్రవేశపెట్టార న్నారు.కేజీ టు మిషన్‌లో భాగంగా డిగ్రీ,పీజీకళాశాలలను ప్రవేశపెడుతు న్నామన్నారు. గురుకులాల బలోపేతంలో ప్రిన్సిపాల్స్ మరింతగా కృషి చేయాలని ఆయన సూచించారు.వృత్తిపరమైన సమస్యలు ఎవైనా ఉంటే తన దృష్టికి తీసుకొస్తే తప్పకుండా పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీపీఏ జాయింట్ సెక్రటరీ పోరండ్ల చంద్ర మోహన్, కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్‌లు. పి.సంపత్, సరిత,మహేశ్, సురేష్, వారుణి,భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# అధునిక సాంకేతిక, అత్యాధునిక వాహనాలు మౌళిక సదుపాయాలతో పోలీస్ వ్యవస్థ బలోపేతం





**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** అధునిక సాంకేతిక అత్యాధునిక వాహనాలు మౌళిక సదుపాయాలతో పోలీస్ వ్యవస్థ బలోపేతంకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేయడం జరిగిందని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ శాఖ అధ్వర్యంలో నాడు నేడు కార్యక్రమాన్ని వాసవి పంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో పోలీస్ వ్యవస్థను ప్రెండ్లీ పోలీసింగ్ విధానం అమలు చేస్తు ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. మహిళల కోసం షీంటీం, అభయ్ యాప్ వంటి సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. సమస్య ఉంటే 100 నెంబర్‌కు డయల్ చేయడంతో వెంటనే పోలీస్ సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత పోలీస్ అధికారులకు శిక్షణ తరగతులు వంటి సమావేశాలు నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. పోలీస్ స్టేషన్ వచ్చిన ఫిర్యాదుదారుడని ఎ విధంగా కేసు వివరాలను నమోదు చేసుకోవాలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గతంలో పోలీస్ స్టేషన్‌లు భయందోళనగా ఉండేవి ఇప్పుడు మాడ్రన్ పోలీస్ స్టేషన్‌లు నిర్మించుకోవడం జరిగిందన్నారు. ట్రాపిక్ చాలన్ విధించడంలో ఎంతటి వారికి ఫైన్ విధించడం జరుగుతుందని అన్నారు. బ్లూ కోల్ట్ , పెట్రో కారు ద్వారా సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. సిరిసిల్ల జిల్ల లోని మారుముల గ్రామంలో ఏమి జరిగిన హైదరాబాద్‌లోని పోలీస్ కమాండ్ అఫీస్ కనబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి చంద్రయ్య, టౌన్ సిఐ అనిల్ కుమార్, రురూల్ సిఐ ఉపేందర్ అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీసి విలేజ్ అఫీసర్ నియమకం



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రజా రవాణా వ్యవస్థను ప్రజలకు మరంత చేరవ చేయడానికి ఆర్టీసి విలేజ్ అఫీసర్ నియమకం చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అన్నారు. విలేజి ఆపీసర్‌లను డిపో మేనేజర్ మనోహర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆర్టీసి డిపోలో 34గ్రామ బస్సు అధికారులను నియమిచండం జరిగిందన్నారు. ఆర్టీసి సేవలను ప్రజలకు గ్రామలలో వివరిస్తు ప్రజలకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. పదిహేను రోజుల ఒక్కసారి గ్రామ సర్పంచ్‌తో ప్రజలతో సాధారన సమావేశం నిర్వహించి ఆర్టీసి సేవలను వివరించడం జరుగుతుందని అన్నారు. గ్రామల కండక్టర్‌లకు బస్‌పాస్ అధికారులుగా నియమవించడం జరిగింది, దివ్యాంగులకు విద్యార్ధులకు ఇచ్చే బస్సు పాసు రాయితీల గురించి కార్గో పార్సెల్ సేవల గురించి వివరించడం జరుగుతుందని అన్నారు. గ్రామల్లో రవాణా అవసరాలు సమ్యసలు వివరాలు సేకరించి ఉన్నత అధికారులకు తెలియాజేయడం జరుగుతుందని అన్నారు. వివాహాది శుభకార్యలకు ఆర్టీసి బస్సుల చార్జీల గురించి వివరాలు తెలియాజేయడం జరుగుతుందని అన్నారు. అఫీసర్‌లకు బ్యాగ్స్‌లు, టీషర్ట్స్‌లు, ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ఎస్‌టిఐ సారయ్య, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండవర్గాల సంక్షేమే ప్రభుత్వ ధ్యేయం

**- జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** తెలంగాల ప్రభుత్వం సబ్బండ వర్గాల సంక్షేమ ధ్యేయంగా పని చేయడం జరుగుతుందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. శుక్రవారం పద్మనాయక పంక్షన్ హాల్‌లో తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా సంక్షేమ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి అన్ని కులాల మతాలకు పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. కళ్యాణ లక్ష్మి, కెసిఆర్ కిట్, ఆరోగ్య లక్ష్మి, రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, గిరజన బంధు, వంటి సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వంలో అమలు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్, సెస్ చైర్మన్ చిక్కల రామారావు, టెక్‌టైల్స్ కార్పోరేషన్ చైర్మన్ గుడూరి ప్రవిణ్, పడిగెల మానస, జిల్ల గంథ్రాలయ చైర్మన్ అకునూరి శంకరయ్య, గద్దం నర్సయ్య, జడ్పి సిఈవో గౌతం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


# దేశ సంక్షేమ చరిత్రలోనే అగ్రభాగన తెలంగాణ

**- బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గతంలో దేశంలో ఉన్న ప్రభుత్వాలతో పోలిస్తే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ చరిత్రలోనే అగ్రభాగన నిలుస్తోందని రామగుండం ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో తెలంగాణ సంక్షేమ ఉత్సవాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొని మాట్లాడారు. సబ్బండ వర్గాల సంక్షేమ సారథి సిఎం కెసిఆర్ పాలనలో 10 ఏళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా నిలిచిందని అన్నారు. పేదింటి ఆడబిడ్డల పెళ్లి కల్యాణ లక్ష్మి షాదిముబారక్, ఆసరా ఫెన్షన్లు, కెటిఆర్ కిట్లు, ఆర్థిక సహాయం, ఆరోగ్య లక్ష్మి, అంబులెన్స్ సౌకర్యాలు, అమ్మఒడి, న్యూట్రిషన్ కిట్లు, ఆరోగ్య రక్షణ, విదేశాల్లో విద్యనభ్యసించేందుకు 20లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించే ఓవర్సీస్ ఎడ్యుకేషన్ స్కీం ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మినారాయణ, మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు, కార్పొరేటర్లు దొంత శ్రీనివాస్, శంకర్ నాయక్ తదితరులున్నారు.

**11వ గనిపై రామగుండం ప్రగతి దశాబ్ది యాత్ర...**

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని 11వ బొగ్గు గనిపై ఎమ్మెల్యే చందర్ ఆధ్వర్యంలో దశాబ్ధి ప్రగతి యాత్ర కొనసాగింది. సింగరేణి కార్మికులు, టిబిజికెఎస్ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే చందర్ ఈ సందర్భంగా కార్మికులను ఆప్యాయంగా పలకరిస్తూ, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడారు. టిబిజికెఎస్ నాయకులు నాయిని శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కెంగర్ల మల్లయ్య, గండ్ర దామోదర్ రావు, దూట శేషగిరి, పుట్ట రమేష్, రాజేశం, శంకరయ్య, మోసిన్, ఫయాజ్, రామస్వామి, లింగన్న, రాజేష్, వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు సాగంటి శంకర్, నాయకులు పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, గుంపుల ఓదెలు యాదవ్, నీలారపు రవి తదితరులున్నారు.






# అర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



**గోదావరిఖని, ప్రభాతవార్త:** జడ్పిటిసి కందుల సంధ్యారాణి జన్మదినం సందర్భంగా అర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖని బస్టాండ్ ఆవరణలో ఫౌండేషన్ అధ్యక్షులు బూడిద హర్ష ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా హర్ష మాట్లాడుతూ పేదలకు సేవ చేయడంలో కందుల సంధ్యారాణి ఎప్పుడూ ముందుంటారని, అదే స్ఫూర్తితో ఆమె జన్మదినం సందర్భంగా అన్నదానం చేపట్టామని తెలిపారు. పేదోడి ఆకలి తీర్చడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో నవీన్, రేణుకుంట్ల వెంకటేష్, నవీన్, కుమ్మరి మంజూ, అంజి, శ్రీకాంత్, మనీ తదితరులున్నారు.

# 25 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 పరిధిలో మెడికల్ ఇన్‌వాలిడేన్, ఎన్‌సిడబ్ల్యూఎ ఉద్యోగుల డిపెండెంట్లకు 25 మందికి కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు శుక్రవారం జిఎం కార్యాలయంలో జిఎం చింతల శ్రీనివాస్ ఈ ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ 25 మందితో నలుగురు మహిళలు, 21 మంది పురుషులున్నారని తెలిపారు. వీరికి ఆర్జీ 1 ఏరియాలోనే పోస్టింగ్ ఇవ్వటం జరుగుతుందని చెప్పారు. నూతనంగా ఉద్యోగంలో చేరబోతున్న వారు ఇప్పటి పరిస్థితులకు అనుకూలంగా పని నైపుణ్యాన్ని మెరుగు పరుచుకొని కంపెనీ పురోభివృద్ధిక పాటు పడాలని సూచించారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు, ఆర్జీ 1 సిఎంఓఎఐ అధ్యక్షులు పొనగోటి శ్రీనివాస్, టిబిజికెఎస్ జిఎం ఆఫీస్ ఇన్‌చార్జి ప్రవీణ్ కుమార్, సీనియర్ పర్సనల్ అధికారులు శ్రావణ్ కుమార్, నరేన్ చక్రవర్తి, కందగడ్ల శ్రీనివాస్ తదితరులున్నారు.

# ఉత్తమ అధికారికి ఘన సన్మానం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణిలో దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న జివి.సత్యనారాయణకు సింగరేణి బేస్ వర్క్‌షాప్ హెచ్‌ఓడి ఆఫీస్ వద్ద శుక్రవారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాన్ ఆపరేషన్ ఫిట్ సెక్రటరీ భద్రాచలం ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ముఖ్య అతిథిగా ప్రాజెక్ట్ ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్, బిడబ్ల్యూఎస్ హెచ్‌ఓడి నజీర్ హాజరై ఈ సందర్భంగా ఉత్తమ అధికారిగా అవార్డు అందుకుతున్న జివి.సత్యనారాయణను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ నాయకులు, అధికారులు ఐ.శ్రీనివాస్, రఘు, రవీందర్, జక్కుల దామోదర్, కాంతాల కిషన్ రెడ్డి, కెవి.రాఘవ రెడ్డి, పూర్ణాకర్, శ్రీనివాస్, వెంకటయ్య, మీనుగు మల్లయ్య, బాబు రావు, నర్సింగ రావు, బోడ అయిలయ్య, కుమార్, నాగరాజు, పోతరాజు రవి, ఆనంద్, మల్లేష , అమరేందర్ రావు, నాగేశ్వర్ రావు తదితరులున్నారు.



# రాష్ట్ర అభివృద్ధియే సిఎం కేసీఆర్ ప్రథమ లక్ష్యం

- సంక్షేమమే సర్వం.. అభివృద్ధి ధ్యేయం
- సంక్షేమ సారధి సిఎం కేసీఆర్
- సజావుగా సంక్షేమం.. దర్జాగా అభివృద్ది
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణ సుమంగళి గార్డెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సంక్షేమ సంబరాల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్, లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకముందు 60 ఏండ్ల వృద్దులకు 200 చొప్పున పెన్షన్ వచ్చేదని నేడు 57 సంవత్సరాలకే రూ.2 వేల చొప్పున పెన్షన్ అందిస్తున్నామని అన్నారు.జగిత్యాల నియోజకవర్గంలో 62 వేల మందికి పెన్షన్ వస్తే



అందులో 49 వేల మంది ఆడబిడ్డలకే వస్తుందని మహిళ బంధు కెసిఆర్ అని అన్నారు.కులవృత్తుల అభివృద్ధికి ముఖ్యమంత్రి పాటువడుతున్నారని అన్నారు.బిసి బంధు పథకం ద్వారా 13 బిసి కులాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున పథకం వర్తింపచేస్తున్నామని బిసి బంధు కెసిఆర్ అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతికి నిదర్శనంగా నేడు దశాబ్ది ఉత్సవాలు చేసుకుంటున్నామని ప్రజలందరికీ తెలియాలని ఈ ఉత్సవాలు చేస్తున్నామని అన్నారు.జగిత్యాల నియోజకవర్గంలో 4500 మంది వికలాంగులకు రూ.3 వేలు చొప్పున పెన్షన్ ఇస్తున్నామని,5 వేల కుటుంబాలకు వంద యూనిట్ల ఉచిత విద్యుత్ వర్తింపజేస్తున్నామని అన్నారు.జగిత్యాల నియోజకవర్గంలో బిడిలు చేసే ఆడబిడ్డలు 25 వేల మందికి రూ.2 వేల చొప్పున ప్రతినెల రూ.5 కోట్లు వారి ఖాతాలో జమవుతున్నాయని దేశంలో 16 రాష్ట్రాల్లో బిడిలు చేసే వారు ఉన్నారని ఎక్కడ ఇలాంటి పథకం అమలు కావట్లేదు అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 12 లక్షల మంది ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా లబ్ది పొందారని జగిత్యాల నియోజకవర్గంలో 10,800 మందికి రూ.97 కోట్లు వచ్చాయని అన్నారు. గురుకులాలను ఏర్పాటు చేసి పేద మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య వసతి కల్పిస్తూ ఒక్కొక్క విద్యార్థిపై ప్రభుత్వం లక్ష రూపాయలు ఖర్చు చేస్తుందని అన్నారు.కళ్యాణలక్ష్మి, షాదీముబారక్,ఆసరా పెన్షన్లు, గొర్ల పంపిణీ,డబుల్‌బెడ్‌రూం,మహిళలకు,రుణాలు ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజేశంగౌడ్,అదనపు కలెక్టర్ మంద మకరంద్,ఆర్డీవో మాధురి,జిల్లా సంక్షేమ అధికారి డా.నరేష్, మున్సిపల్ చైర్మన్లు గోలి శ్రీనివాస్, మోర హనుమండ్లు, ఎంపిపిలు పాలేపు రాజేంద్రప్రసాద్, కొల జమున శ్రీనివాస్, ములాసపు లక్ష్మి, లావుడ్యా సంధ్యారాణి, సురేందర్ నాయక్, పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్, నాయకులు, అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వాగేశ్వరీలో ముగిసిన

# నేషనల్ లెవల్ టెక్నికల్ సింపోసిజమ్




**తిమ్మాపూర్ ,ప్రభాత వార్త** తిమ్మాపూర్ మండలం రామకృష్ణకాలనీలో గల వాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాలలో ఈఈఈ విభాగం ఆద్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన నేషనల్ లెవల్ టెక్నికల్ సింపోసిజమ్ విద్యుత్ 2౩23శుక్రవారం ముగిసినట్లుగా కళాశాల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గండ్ర శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా సూపరింటెండెంట్ ఇంజనీర్‌వి, గంగాధర్,డి.ఈ విజయెందర్ రెడ్డి (ఎన్‌పిడిసిఎల్) హజరైయ్యారు. గంగాదర్ గారు మాట్లాడుతూ విద్యుత్ శక్తి ఆవశ్యకతను విరిస్తూ విద్యుత్ శక్తిలేనిదే మనిషిమనుగడ,లేదని రోజురోజుకు పెరుగుతున్న విద్యుత్ అవసరాల దృష్ట్య విద్యార్ధులు పురుత్పాదక శక్తి గూర్చి మరిన్ని పరిశోధనలు చేయాలని సూచించారు. అంతేకాకుండా విద్యుత్ రంగంలో ఉపాధీ ఆవకాశాలు మెండుగా వున్నాయని, ఈఈఈ విద్యార్ధులు ప్రభుత్వ ,ప్రైవేటు రంగాలలో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, కళాశాలకు,తల్లీదండ్రలకు మంచిపేరు తీసుకరావాలని కోరారు.టెక్నికల్ ఆవెంట్స్, సాంస్కృతి ప్రతిభ కనబర్చిన విద్యార్ధులకు బహుమతులు అందజేశారు. అనంతరం అతిధులను శాలువాతో ఘనంగా సన్మానించారు. కళాశాల ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాస్‌రెడ్డి.సంయుక్త కార్యదర్శి డి. శ్రీనివాస్‌రెడ్డి,ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాస్, హెచ్.ఓ.డి.కె.చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# సంకల్పం గొప్పదైతే విజయం దానంతట అదే మన వద్దకు వస్తుంది

- రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు



**కరీంనగర్ ప్రభాతవార్త** మనం చేసే పని ఎదైన సంకల్పం గొప్పదైతే మనం అనుకున్న విజయం మనల్ని వెతుకుంటూ దానంతట అదే మన వద్దకు చేరుకుంటుందని రాజ్యసభ సభ్యులు ఎంపీ కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ కళాశాల సిల్వర్ జూబ్లీ ఉత్సవ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. కళాశాలను ప్రారంభించే కొత్తలో గ్రామంలో కాకుండా ఎదైన పెద్ద నగరంలో ప్రారంభించాలని లేకపోతే నష్టపోతారని ఎంతో మంది తనను నిరాశపరిచారని, కాని ఎటువంటి అవరోధాలు ఎదురైన సరే ఇదే గ్రామంలో కళాశాలను ప్రారంభించాలని దృడంగా సంకల్పించుకొని కళాశాలను ప్రారంభించుకొని ఎంతో మంది విద్యార్ధులు గొప్ప స్ధానాలు చేరుకోవడానికి మార్గనిర్ధేశంగా కళాశాల నిలిచేలా చేయగలిగానని తెలిపారు. నేటి విద్యార్ధులు పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా సాంకేతిక అన్ని రకాల వసతులను కల్పిస్తూ రేపటి బంగారు భవిష్యత్తుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, దానికి తగట్టుగా విద్యార్ధులు వారివారి నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ.. నేటి యువత్ ట్విట్టర్, ఫేస్ బుక్, స్నాప్ చాట్ వంటి సామాజిక మాద్యమాలపై ఎక్కువగా ఆదారపడుతు తిరిగి సంపాదించలేని సమయాన్ని కోల్పోతున్నారని, కళాశాల చదువు పూర్తయిన తరువాత, పై చదువులని, ఇతర ఓటీ పరీక్షలంటు ఇంట్లోనే కూర్చోని విలువైన సమయాన్ని వృధా చేసుకోవద్దని అన్నారు. కళాశాలలో బాగా చదువుతూ ప్రతిభను కనబరిచిన పలువురు విద్యార్ధులను, వారి తల్లిదండ్రులను, లెక్చరర్లను సత్కరించారు. సుడా జి.వి.రామకృష్ణారావు, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, కళాశాల డైరెక్టర్‌లు, విద్యార్ధులు పాల్గొన్నారు.

# మాయమైపోతున్నదమ్మ... మన రాష్ట్ర వృక్షం

- మచ్చుకైనా సోయిలేని మన సర్కార్..
- అంతుచిక్కని వ్యాధితో ఎండిపోతున్న వేప చెట్లు



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** నాటి ఉమ్మడి రాష్ట్రం మొదలుకుని, నేటి తెలంగాణ రాష్ట్రంలో పూర్వ కాలం నుండి వేప చెట్టుకు ఉన్న ప్రాధాన్యత ఆరోగ్యం దృష్ట్యా, ఆయుర్వేదం దృష్ట్యా అంత.. ఇంత.. కాదు.. అలాంటి మన పల్లె వృక్షాలు అంతుచిక్కని వ్యాధితో గత 3 సంవత్సరాలుగా ఎరుపుగా మారుతూ నిలువున చెట్లు ఎండిపోతున్నాయి. శాస్త్రవేత్తలు పోమోస్పిస్ శిలింద్రవ్యాది అంటున్నారు. గ్రామాలలో ప్రజలు అంతుచిక్కని మహమ్మరి సోకిందంటున్నారు. ఏవరు ఎలా అన్న మన ఉమ్మడి రాష్ట వృక్షం వేప చెట్టు కనుమరుగైపోతున్న మన రాష్ట సర్కార్ కు మచ్చుకైనా సోయిలేదని పల్లె ప్రజలు బాహటంగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఆనాధి నుండి వేప చెట్టుకు మన దేశంలో, మన రాష్టంలో ఆరోగ్య రిత్యా ఎన్నో సుగుణాలు కలిగిఉన్న వృక్షం మన వేపచెట్టు. ఈ చెట్టు మన రాష్టంతో పాటు పలు రాష్ట్రాలలో స్వచ్ఛందంగా వనాలు పెంచి వేప ఆకు, వేపకాయలు సేకరించి వేప ఆకు నుండి నూనె ఆయుర్వేద ఔషదం తయారుచేసి వేలాది కుటుంబాలు పొట్టపూసుకుంటున్నాయి. మన రాష్టంలో తెలంగాణ, కరీంనగర్ జిల్లాలో 2021 నుండి గ్రామాలలో చెరువు గట్ల మధ్య, పంట పొలాల మధ్య గ్రామాలలో వీధుల్లో పెరిగిన పెద్ద పెద్ద వేప చెట్లు ఎర్రబారిపోతూ నిలువున ఎండిపోతున్నాయి. 1960-65 ప్రాంతంలో మన దేశంలో వచ్చిన మసూచి వ్యాధి (అమ్మతల్లి) ని ఆనాడు నివారించిన ఏకైక ఔషదం వేపఆకు, అమ్మతల్లి సోకిన పిల్లలను, పెద్దలను వేప ఆకులో 10రోజుల పాటు పడుకోబెట్టడంతో మసూచి మాయమైపోయిన సర్వరోగ నివారని అయిన ఈ వేప చెట్టును మన రాష్టం పట్టించుకోకపోవడంతో గ్రామాలలో సర్వత్ర నిరసన వ్యక్తం అవుతున్నాయి. ఈ వ్యాధిని వృక్ష శాస్త్రవేత్తలు పోమోస్పిస్ శిలింద్రంతో పాటు టి మస్కిటో బగ్ కీటకాలు సోకి చెట్టు ఆకులు, కొమ్మలు ఎర్రగా మారి క్రమక్రమంగా వేప చెట్లు నిలువున ఎండిపోతున్నాయి. తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల పరిశోదనలో తేలినట్లు వారు ప్రకటించారు. కాని ఇంత వరకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నిధులు కేటాయించి గ్రామాలలో వేప చెట్ల సంరక్షణకు 3సంవత్సరాల క్రితమే చర్యలు తీసుకోవల్సి ఉండేది. అలాంటిది పాలకుల పట్టింపులేతనం, అధికార యంత్రాంగం అలసత్వంతో ఒకనాటి మన రాష్టం వృక్షం వేప చెట్టు తెలంగాణ ప్రాంతంలో కనుమరుగైపోవడం దురదుష్టకరమని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మన పల్లెల్లో ఇప్పటికి వేప పుల్లతో పళ్లు తోముకునే ప్రజలు చెట్లకు రోగాలు సోకడంతో వేప చెట్లను ముట్టుకోలేకపోతున్నారు. ఒంటి సబ్బులు, వేప గింజల సేంద్రియ ఎరువు, వేప నూనె, తెలంగాణ టేకు కర్రగా భావించే వేప చెట్టు కర్రను మన ఇండ్లకు వాడుకుంటున్న ఈ రోజుల్లో మన ఇంటి ఇరువైపులా గుమ్మనికి వైప కొమ్మలు రానురాను దొరుకాతాయో లేదో అన్న పరిస్థితులు తెలంగాణ ప్రజల్లో భయం నెలకొని ఉంది. ఇప్పటికైనా రాష్ట ప్రభుత్వం తెలంగాణ సాంప్రదాయమైన వేప చెట్టును బతికించడానికి తక్షణమే వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలతో, నిపుణులతో ప్రత్యేక కమిటీలు వేసి ఉన్న వేప చెట్లను రక్షించి, ఎండిపోయిన లక్షలాది వేప చెట్ల స్థానంలో రేపు రానున్న జూన్ మాసంలో హరితహారం కింద వేప చెట్ల పెంపకానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని గ్రామాలలోని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సిఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలకు దేవుడు

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

**వీణవంక, ప్రభాత వార్త:** సిఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలకు దేవుడని, ఆయన సారధ్యంలో ప్రభుత్వం నిర్వహించే సంక్షేమ ఫలాలు, అభివృద్ధి దేశానికి దిక్సూచి లా ఉన్నాయని మహారాష్ట్ర సర్పంచుల బృందానికి వివరించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో మహారాష్ట్ర కు చెందిన 27 మంది సర్పంచులు చల్లూరు గ్రామంలోని దళిత బంధు యూనిట్లను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డితో మహరాష్ట్ర సర్పంచులు మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టుగా హుజురాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి 20వేల కుటుంబాలకు 10 లక్షల చొప్పున అందజేసి వారి కుటుంబ ఆర్థికాభివృద్ధి కి దోహదపడ్డారు. భగవంతుని వలే అందరికి అండగా ఉంటూ క్షేమంగా చూస్తున్నారని చెప్పారు. తెలంగాణ వలే దేశం అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ ప్రధాన మంత్రిగా రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జిల్లా పరిషత్ చైర్మన్ విజయ, ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ భాస్కర్ రెడ్డితో పాటు వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# బడిబాట సెలవు దినాలు పెంచాలి

- ఏఐయుఫ్‌బి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోజిరెడ్డి



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త** బడి పిల్లలకు వేసవి సెలవులు ముగిసి, జూన్ 12 నుంచి బడులు ప్రారంభం కానున్న సందర్భంగా, వర్షాలు పడక తీవ్రమైన ఎండలు కొడుతున్న కారణంగా, ఎండ వేడికి చిన్నపిల్లలు తట్టుకోలేక అనారోగ్యానికి గురి అయ్యే అవకాశాలు ఉంటాయి కావున, ప్రభుత్వం వేసవి సెలవులు పెంచాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి డిమాండ్ చేశారు. రోహిణి కార్తీ ముగిసి గురువారం 8వ తేదీ నుండి మృగశిర కార్తి మొదలైంది. మృగశిర కార్తికంటే ముందు రెండు పెద్ద వర్షాలు పడి ఉంటే ఎండ తీవ్రతలు తగ్గే అవకాశం ఉండే వర్షాలు పడక ఎండలు తీవ్రంగా కొట్టడం వడగాలులు వీచడం జరుగుతుంది. ఈ ఎండల్లో చిన్న పిల్లలు బడికి వెళ్లడం, ఎండల్లో ఆడుకోవడం జరిగితే ఎండ తీవ్రతకు వడగాల్పులు వీచి ఆ వేడికి పిల్లలు ఆనారోగ్యానికి గురి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు.

# నేడే.. శ్రీభక్తాయాంజనేయ స్వామి 31వ వార్షికోత్సవం

- మూడు జిల్లాల ప్రజలకు ఆరాధ్య దైవం
- భూత, ప్రేత, పిశాచ పీడితులకు సాక్షాత్తు శ్రీభక్తాయాంజనేయుడు



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ముక్కోటి దేవతలకు పుట్టినిల్లుగా బాసిల్లుతున్న జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో కొత్తపల్లిలోని శ్రీ భక్తాయాంజనేయ స్వామి ఆలయంలో నేడే 31వ వసంతాల (వార్షికోత్సవ) వేడుకలు అశేషంగా తరలివస్తున్న భక్తజనుల మధ్య అంగరంగ వైభవంగా గత రెండు రోజులుగా జరుగుతున్నాయి. నేడు ప్రముఖ వేద పండితులు (ఆస్ట్రియాలజిస్టు) వీణవంక మండల కేంద్రానికి గూడ జగదీశ్వర్ శర్మ (జగ్గయ్యగారు) ఆధ్వర్యంలో సూర్యపుత్రుడు శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం కన్నులపండుగగా వేద మంత్రోచ్ఛరణల మధ్య శనివారం ఉదయం 4గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామి వారి కార్యక్రమాలు జరుగనున్నాయి. 31సంవత్సరాల క్రితం ఒక చిన్న మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన పాత్రికేయుడు తన సంకల్ప బలంతో పులువురు మిత్రులను వెంటవేసుకుని పలువురి చెంత స్వల్ప విరాళాలు పోగుచేసి ఆనాడు భక్తిశ్రద్ధలతో మూడు గుంటల స్థలంలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టకు సంకల్పించిన ఇప్పటి పాత్రికేయుడు, మాజీ సర్పంచ్ ప్రస్తుత కౌన్సిలర్ బొద్దుల అరుణ-రవీందర్ సంకల్ప బలమే నేటి 31వ వసంతాల ఉత్సవాల ప్రతిరూపం. ఆనాడు కొత్తపల్లికి బెజగం సుశీలమ్మకు చెందిన సుమారు కోటి రూపాయల స్థలాన్ని విరాళంగా తీసుకుని అప్పటి తెలుగుదేశం మాజీ మంత్రి ముద్దసాని దామోదర్ రెడ్డి, అప్పటి మండల పరిషత్ అధ్యక్షులు తుమ్మ ప్రభాకర్‌ల చేతుల మీదుగా 04-05-1993లో దామోదర్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన గావించి, 07-06-1993 స్వల్పకాలంలోనే భక్తాంజనేయ స్వామి విగ్రహాన్ని వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య జమ్మికుంట, కొత్తపల్లి ప్రజల సంపూర్ణ సహకారంతో భక్తాంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఆనాటి నుండి ఈనాటి వరకు ఆలయంలో ఉదయం సాయంత్రం నిత్య పూజలతో భక్తాంజనేయస్వామికి పూజలు నిర్వహించబడుతున్నాయి. కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, హన్మకొండ జిల్లాలకు చెందిన ఆంజనేయస్వామి భక్తులు ప్రతియేటా ఒక్కసారైనా ఈ



ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకుంటారు. అనారోగ్యానికి గురైన స్త్రీ పురుషులు కుటుంబంలో ఎవరైనా మృతి చెందిన కుటుంబీకుల సంబంధిత వ్యక్తులు ఈ ఆలయంలో ఒక్కరోజు రాత్రి నిద్రచేసి వారి గ్రామాలకు వెళ్లిపోతారు. భూత, ప్రేత, పిశాచ, అతీంద్రియ శక్తులు హావాగించిన స్త్రీ, పురుషులను ఈ ఆలయ సన్నిధిలో 11రోజులు, 21రోజులు, 101 రోజులు నిద్రలు చేయించి భక్తాంజనేయస్వామి తీర్థ ప్రసాదాలు అందజేసి వారి ఆరోగ్యాలు కుదుట పడిన తర్వాత స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పోయే వారి సంఖ్య వేల సంఖ్యలో చెప్పవచ్చు. కొత్తపల్లి భక్తాంజనేయస్వామి ఉత్సవాలకు ఈ మూడు జిల్లాల నుండి ప్రజలు తరలివస్తున్నారు. జమ్మికుంట మున్సిపాలిటీలోని కొత్తపల్లి హనుమాన్ జంక్షన్‌గా విరాజిల్లుతూ కరీంనగర్ జిల్లాకే తలామానికంగా మారింది. హుజురాబాద్ నియోజకవర్గానికి అనేక రాజకీయ పార్టీలకు చెందిన నేతలు మొదటగా కొత్తపల్లిలోని భక్తాంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించి స్వామి వారి ఆశీస్సులు పొంది వారి కార్యక్రమాలు ప్రారంభిస్తారు. స్వామి వారికి భక్తుల విరాళాలతో వెండి తొడుగును స్వామి వారికి బహుకరించారు. మరో 25కిలోల పంచలోహ భక్తాంజనేయ ఉత్సవ విగ్రహాన్ని ప్రజల విరాళాలతో సిద్ధం చేయించారు. ఆ విగ్రహంతో శుక్రవారం రాత్రి జమ్మికుంటలో హనుమత్ శోభాయాత్ర నిర్వహించారు. ఈ ఆలయానికి ప్రతి మంగళవారం, శనివారం భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన వందలాది మంది శ్రీ భక్తాంజనేయస్వామి భక్తులు ఆంజనేయస్వామి మాలలు ధరించి 41రోజుల పాటు ప్రత్యేక దీక్షలు చేస్తారు. అనారోగ్యం పాలైన స్త్రీ పురుషులు ఈ ఆలయంలో ఒక్కరోజు రాత్రి నిద్రచేస్తే వారిని హావగించిన అతీంద్రియ శక్తులు పారిపోతాయని ఇక్కడి భక్తుల ప్రగాఢ విశ్వాసం.

## దళిత బంధు యూనిట్లను పరిశీలించిన మహారాష్ట్ర సర్పంచుల బృందం

- దళిత బంధు కుటుంబాలు ఆర్థిక అభ్యున్నతి సాధించేందుకే దళిత బంధు పథకం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, ప్రభాత వార్త:** రాష్ట్రంలోని దళిత కుటుంబాలు ఆర్థిక అభ్యున్నతి సాధించేందుకే సిఎం కేసీఆర్ దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలో దళిత బంధు పథకంలో లబ్ది పొందిన లబ్ధిదారులను శుక్రవారం మహారాష్ట్ర సర్పంచుల పోరం అధ్యక్షులు కింపి, సర్పంచ్ దత్త కడే తో పాటు వచ్చిన 26 మంది సర్పంచులు కలిసి పలు వివరాలను సేకరించారు. దళిత బంధు అమలుకు ముందు అమలు తర్వాత వారి జీవన శైలిలో వచ్చిన మార్పును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సిఎం కేసీఆర్ దళితుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్రంలో అమలు చేస్తున్న దళిత బంధు పథకం దేశానికి ఆదర్శం అన్నారు. సిఎం కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుండడం గర్వించదగ్గ విషయమని కొనియాడారు. మహారాష్ట్ర సర్పంచుల వెంట ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, జడ్పి చైర్మన్ కనుమల్ల విజయ, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాలను రక్షణతో సాధించుకోవాలి

- ఓసిపి 1ను సందర్శించిన ఆర్జీ 3 జిఎం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** నిర్దేశించిన లక్ష్యాలను రక్షణతో సాధించుకోవాలని సింగరేణి ఆర్జీ 3 జిఎం ఎ.మనోహర్ సూచించారు. శుక్రవారం ఆర్జీ 3 ఏరియాలోని ఓసిపి 1 ప్రాజెక్టును ఆయన సందర్శించారు. రక్షణ, ఉత్పత్తి, ఉత్పాదకత, పంపింగ్ పనులను, లైట్ వెహికిల్స్ రోడ్డును, వర్షాకాలం తీసుకోవాల్సిన కాలువల పనులను పరిశీలించారు. గనిలో రక్షణ, ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను సాధించుకునేందుకు తీసుకుంటున్న, చేపడుతున్న చర్యల గుర్తించి ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణ వివరించారు. నిర్దేశించిన బొగ్గు, ఓబి లక్ష్యాలను రక్షణతో సాధించుకోవాలని, యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని, అందరూ కలిసి కట్టుగా పని చేసి, నిర్దేశించిన లక్ష్యాలను రక్షణతో సాధించాలని, అందుకు తగిన చర్యలు చేపట్టాలని జిఎం ఎ.మనోహర్ సంబంధిత అధికారులకు తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో గని మేనేజర్ ఉదయ్ హరిజన్‌తోపాటు, ఇతర అధికారులున్నారు.

## సంక్షేమ పథకాల్లో దేశానికి ఆదర్శం తెలంగాణ

- జడ్పీ చైర్మన్ పుట్ట మధు

**మంథని - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. తెలంగాణ దశాబ్ది దినోత్సవాల సందర్భంగా శుక్రవారం స్థానిక ఎస్ఎల్‌బి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సంక్షేమ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు కాంగ్రెస్ ప్రభుత్వహయంలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు చాలా ఉన్నాయని చాలి చాలని విద్యుత్‌తో పాటుఅనేక రంగాల్లో వెనుకబడిపోయామని తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తరువాత పది సంవత్సరాల్లోనే దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పర్చటానికి గాను రైతులకు రైతుబంధు, అదేవిధంగా రైతులకు రైతుబీమా, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, దళితబంధు లాంటిఅనేక సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్రంలో అమలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. అదేవిధంగా వికలాంగులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు ఇచ్చే పెన్షన్‌ను గత ప్రభుత్వం కన్నా అనేక రెట్లు ఎక్కువ ఇస్తుందన్నారు. కులాంతర వివాహం చేసుకున్న వారికి ప్రోత్సాహకంగా గతంలో కన్నా వందరెట్లు ఎక్కువగా ప్రోత్సాహకాలు




ఇస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను గ్రామాల్లోని ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిని, పెద్దపల్లి అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, తాహసీల్దార్ బండి ప్రకాష్, ఎంపిడివో రమేశ్‌తో పాటు డివిజన్‌లోని పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్దిదారులకు సంక్షేమ పథకాలను అందించారు.

## వకులుపల్లి గనిని సందర్శించిన జిఎం సేఫ్టీ

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని వకీలుపల్లి గనిని శుక్రవారం రామగుండం రీజియన్ జిఎం సేఫ్టీ ఎస్.సాంబయ్య సందర్శించారు. గనిలోకి దిగి 3వ సీమ్ టాప్ సెక్షన్, డిప్లరింగ్ డిస్ట్రిక్ట్‌లో పైకప్పు కూలి కంటిన్యూస్ మైనర్, షటల్ కార్ మెషిన్ కూరుకుపోయిన పని స్థలాన్ని ఆయన తనిఖీ చేశారు. అలాగే ఈ నెల 2న సైడ్ వాల్ కూలి ఇద్దరికి గాయాలైన పని ప్రదేశాన్ని కూడా ఆయన తనిఖీ చేశారు. ప్రమాదాలు జరగకుండా, ముందస్తు భద్రత చర్యలు తీసుకోవాలని, రక్షణ ప్రమాణాలు, రక్షణ సూత్రాలు పాటించాలని, దెబ్బ తగలకుండా బొగ్గు ఉత్పత్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.శ్రీనివాస్ రెడ్డి, కాలరీ మేనేజర్ పి.రవి కిరణ్, ప్రాజెక్ట్ ఇంజనీర్ బి.చంద్రశేఖర్, డిజిఎమ్ఎమ్.ఎండి.అఫ్సర్ పాషా తదితరులున్నారు.




## దేశ రక్షణ, ప్రజా అభివృద్ధి కోసం సిద్ధాంతం కోసం పనిచేసే ఏకైక పార్టీ బీజేపీ

- 9 ఏళ్లలో దేశ దిశా దశ మార్చిన మోడీ సర్కార్
- మోడీ ప్రభుత్వ పాలనలో ప్రపంచంలోనే భారత్‌కు ప్రత్యేక స్థానం
- 11, 12న జరిగే మాజీ కేంద్రమంత్రి ప్రకాష్ జవదేకర్ జి కార్యక్రమాలు విజయవంతం చేయాలి
- బీజేపీ కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** దేశ రక్షణ, ప్రజల అభివృద్ధి కోసం, నమ్ముకున్న సిద్ధాంతం కోసం దేశంలో పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఆ దిశగానే కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం 9 ఏళ్ల పాలనను దిగ్విజయంగా పూర్తి చేసుకుందని ఇన్నేళ్లలో భారతదేశ దిశా దశను మోడీ ప్రభుత్వం మార్చిందని దీంతో ప్రపంచంలోనే భారత్‌కు ప్రత్యేక స్థానంలో అగ్రరాజ్యాల వరుసలో నిలబడిందని బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు తెలిపారు. శుక్రవారం కరీంనగర్‌లోని పార్లమెంట్ కార్యాలయంలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాల నిర్వహణలో భాగంగా మోర్చాల సమ్మేళనల ఏర్పాటుపై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బోయినపల్లి ప్రవీణ్‌రావు పాల్గొని మాట్లాడుతూ.. నెలరోజులపాటు జరిగే మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 11న బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ కేంద్ర మంత్రి ప్రకాష్ జవదేకర్ జి కరీంనగర్‌కు వస్తున్నారని తెలిపారు. 11, 12 తేదీలలో జరుగు కార్యక్రమాలను బీజేపీ శ్రేణులంతా ఆయా కార్యక్రమాలన్నింటినీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశం కోసం అహర్నిశలు పనిచేస్తూ విశ్వ గురువుగా భారతదేశాన్ని నిలపడానికి మోడీ చేస్తున్న కృషిని ప్రజలందరికి వివరించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ దుబ్బాల శ్రీనివాస్, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు దురుశెట్టి సంపత్, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి బండారి గాయత్రి, మండల అధ్యక్షుడు కడార్ల రతన్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు జశ్వంత్, సుధాకర్ పటేల్, తణుకు సాయి కృష్ణ, అక్షయ్, అనిల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

*శాలిగౌరారం 09 ప్రభాతవార్త*



పేదలకు వైద్య, విద్యా సేవలు అందించడంలో లయన్స్ క్లబ్ ముందంజలో ఉందని శాలిగౌరారం సర్పంచ్ బట్ట హరిత-వీరబాబు, ఎంపిటిసి జోగు సైదమ్మ-శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వర్గీయ గురజాల అనంతరామ శర్మ కుమారుడు రిటైర్డ్ లెక్చరర్ గురజాల వెంకటేశ్వర్లు-రమాదేవి సహకారంతో నల్గొండ సంకల్ప మల్టీపుల్ స్పెషాలిటీ హాస్పటల్ వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామపంచాయతీ వద్ద ప్రారంభించారు. దాదాపు 150 మంది రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వ్యాధుల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ పుష్టికరమైన ఆహారంతో పాటు స్వచ్ఛమైన గాలి, నీరు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ డాక్టర్లు దిలీప్‌కుమార్, కరీం, షమోన, హాస్పటల్ ఇన్‌చార్జ్ రామ్, సింగిల్‌విండో వైస్ చైర్మెన్ చామల మహేందర్‌రెడ్డి, సిఈఒ నిమ్మల ఆంజనేయులు, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బుడిగె శ్రీనివాసులు, దునక వెంకన్న, సభ్యులు మారం వేణుగోపాల్‌రెడ్డి, రాదడుగు వెంకట్రామశర్మ, దామెర్ల శ్రీనివాస్, గుండ్ల రామమూర్తి, చిరబోయిన శ్రీనివాస్, వావిలాల రామలింగయ్య శర్మ, వడ్లకొండ భిక్షం, కందుకూరి భీష్మాచారి, మురారిశెట్టి కరుణాకర్, యారాల పద్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జయప్రదం చేయండి

*తుంగతుర్తి 09 ప్రభాతవార్త*

ఈ నెల 12న మండల కేంద్రంలోని శ్రీ విద్యాభారతి ఉన్నత పాఠశాల ఆవరణలో కృష్ణవేణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా హెల్త్ క్యాంప్‌ను జయప్రదం చేయాలని కృష్ణవేణి ఫౌండేషన్ చైర్మెన్ ఎస్.కృష్ణవేణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మెగా హెల్త్ క్యాంపుకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. అపోలో స్పెక్ట్రా సౌజన్యంతో సాధారణ వైద్య సేవలతో పాటు గుండెకు సంబంధించిన వాటిపై కూడా ఉచితంగా వైద్య సేవలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా గుండెకు సంబంధించిన 2డి ఈకో, ఈసిజి, ఆర్‌బిఎస్, బిపి చెక్ అప్ తదితర వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. హైదరాబాద్‌కు చెందిన అపోలో డాక్టర్లు మెగా హెల్త్ క్యాంపులో పాల్గొంటున్నారని కావున ఈ ఉచిత వైద్య సేవలు ప్రతి ఒక్కరూ సద్వి నియోగం చేసుకోవాలని అన్నారు. ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అందుకోసమే ఈ మెగా హెల్త్ క్యాంప్ నిర్వ హిస్తున్నామని అన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ జర్నలిస్ట్ యూని యన్ జాతీయ ఉపాధ్యక్షులు ఇస్మాయిల్, జర్నలిస్టులు సోమన్న, సుభాష్, నజీర్, రామచంద్రు, ప్రధానోపాధ్యాయులు మల్లయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి : సెక్టోరియల్ అధికారి రాంబాబు

*జాజిరెడ్డిగూడెం 09 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని జిల్లా సెక్టోరియల్ అధికారి ఎర్రంశెట్టి రాంబాబు కోరారు. బడిబాట చివరి రోజు శుక్రవారం మండల పరిధిలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉచిత విద్యను అందించేందుకు అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను ఉపయోగించుకోని పేద మధ్య తరగతి విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలల్లో చేరి ఉన్నత స్థితికి చేరాలని కోరారు. గ్రామాల్లో విద్యార్థులు డ్రాపౌట్ కాకుండా పాఠశాల యజమాన్య కమిటీ, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులకు నచ్చజెప్పి ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రవిందర్, రవిందర్‌రెడ్డి, హైస్కూల్ ఎస్ఎంసి చైర్మెన్ తండా లింగమూర్తిగౌడ్, ఉపాధ్యాయులు నర్సయ్య, స్నేహలత, కృష్ణయ్య, మాధవి, రెహానా బేగం, సైదులు, బింగి శ్రీనివాస్, శేఖర్, పిఈటి సైదులు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దైవ చింతనను అలవర్చుకోవాలి : ఎమ్మెల్యే

*నాగారం 09 ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరూ దైవ చింతనను అలవర్చుకోవాలని తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం నాగారం మండల పరిధిలోని పసునూరు గ్రామంలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయ పునఃప్రతిష్ఠ ఉత్సవాలకు హాజరై దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా దేవాలయాలు నిర్మించుకోని పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములవుతూ దేవాలయాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యులు పొదిల రమేష్‌గౌడ్, సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కూరం వెంకన్న, సర్పంచ్ వేల్పుల సాలయ్య, నల్లగంటి మల్లయ్య, చిత్తలూరు వెంకన్న, ఉప సర్పంచ్ మల్లేపాక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు బిసి బంధు ఇవ్వాలి

*తిరుమలగిరి 09 ప్రభాతవార్త*



జనాభాలో 50 శాతం పైగా ఉన్న బిసి కులాలకు దళిత బంధు మాదిరిగా బిసి బంధు అమలు చేయాలని తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బిసి కులవృత్తులకు లక్ష రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకోవాలని ప్రభుత్వం చూస్తుందని చెప్పారు. బిసి బంధు పథకం ప్రవేశపెట్టి ప్రతి బిసి కుటుంబానికి పది లక్షలు ఇవ్వాలని కోరారు. ఆలు లేదు సూలు లేదు కొడుకు పేరు సోమలింగం అనే సామెత మాదిరిగా కులవృత్తులకు లక్ష రూపాయల పథకం ప్రభుత్వం ప్రకటించగానే దళారులు జోలె పట్టుకోని అప్పుడే గడప గడపకు తిరగడం మొదలు పెట్టారని చెప్పారు. కులవృత్తుల పథకంలో గౌడ, యాదవ, ముదిరాజ్ పలు కులాలను విస్మరించారని బిసి కులాల వారికి పది లక్షల రూపాయల పథకం అందించేలా బిఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావాలని పిలుపునిచ్చారు.

## పంటకు మద్దతు ధర పెంచడంపై హర్షం

*జాజిరెడ్డిగూడెం 09 ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం రైతులకు పండించిన పంటకు మద్దతు ధర పెంచడంపై బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రైతులకు ఫసల్ భీమా యోజన ద్వారా పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తుందన్నారు. కిసాన్ సొమ్మ నిధి పథకం ద్వారా ప్రతి చిన్న సన్నకారు రైతుకు సంవత్సరానికి రూ.6000 అందజేస్తుందన్నారు. లక్ష కోట్ల రూపాయలతో సబ్సిడీపై ఎరువులు అందిస్తుందని మోడీ ప్రభుత్వం యూరియా కొరత తీర్చిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్ద కొనుగోలు చేసిన వడ్ల డబ్బులు వెంటనే రైతు ఖాతాలో వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడబోయిన యాదగిరి, దేశగాని నర్సయ్య, కూర శంకర్, కంజర్ల నరసింహరెడ్డి, మల్కాపురి చిరంజీవి, వేల్పుల బంగారురాజు, గాజుల మహేందర్, చిరబోయిన హనుమంతు, మల్లెపాక సాయిబాబా, నాగు వెంకన్న, వేల్పుల నరేష్, కడియం పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ మంచిర్యాల జిల్లా పర్యటన నేపథ్యంలో అరెస్టులు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



శుక్రవారం సిఎం కెసిఆర్ మంచిర్యాల పర్యటన నేపథ్యంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పలువురు నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. సిపిఐ రామగుండం నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష్‌ను, తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్‌ను, బిజెపి రామగుండం కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు గుండబోయిన లక్ష్మణ్ యాదవ్‌ను, సిఐటియు అనుబంధ ఎస్‌సిఇయు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డితోపాటు వివిధ పార్టీల, కార్మిక సంఘాల నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి, ఆయా పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను నొక్కేస్తుందని, పాలన పరంగా విఫలం అయ్యే పర్యటన నేపథ్యంలో ముందస్తుగా ప్రశ్నించే నాయకులను అరెస్టులు చేస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.



## రాజ్యలక్ష్మి రెస్టారెంట్ పార్కింగ్ స్థలంపై విచారణ జరపాలి

*హుజూర్‌నగర్ జూన్ 9 ప్రభాతవార్త*




హుజూర్‌నగర్ మున్సిపాలిటీపరిధిలో ఇందిరాసెంటర్ సమీపంలో గల రాజ్యలక్ష్మి రెస్టారెంట్ వెనుక భాగంలోఉన్నఖాళీ స్థలం మున్సిపాలిటీరోడ్డు అని దానిపై విచారణ చేపట్టాలని టిడిపి రాష్ట్ర నాయకులు సోమగాని నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రంలో పట్టణానికి చెందిన కల్వకొలను రామనాథం ప్రసాద్ అనే వ్యక్తి మున్సిపాల్టీ దారి స్థలంను ఆక్రమించారని, దానిని రెసా ్టరెంట్ స్థలంకు వాడు తున్నారని, సోషల్‌మీడియాలో వైరల్ అవుతుందని, ఆ స్థలంపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని కమీషనర్‌కు విజ్ఞప్తి చేశారు. అనంతరం పట్టణ తెలుగు దేశం ఆధ్వర్యంలో మున్సిపాల్టీ కమీషనర్‌కు శాలువాతో సన్మా నం చేశారు. ఈ కార్యక్రమంలోమేకల వెంకటేశ్వర్లు, అయిల వెంకన్నగౌడ్, దొంతగాని వెంకటేశ్వర్లు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా స్వామివారి కళ్యాణం

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 9 ప్రభాతవార్త*

పట్టణంలోని మఠంపల్లి బైపాస్ రోడ్డులో ఉన్న శ్రీగోదా పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వరస్వామి దేవాలయం12వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం వేదపండితుల ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాల చప్పుళ్లతో అశేష భక్తజనుల నడుమ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. పద్మావతి గోదా వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అలంకరించి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు, కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలోభక్తులకు అన్నదాన కార్య క్రమం ఏర్పాటు చేశారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార క్రమంలో ఆలయ పాలకవర్గం అధ్యక్షులు దేవరం రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పశ్య నారాయణరెడ్డి, కోశాధికారి కృష్ణారెడ్డి, ప్రధానార్చకులు శ్రీ రంగం సతీష్‌కుమారచారు ్యలు, పవన్‌కుమారాచార్యులు, దామోదర చార్యులు, భక్తులు పాల్గొన్నారు.

# మా భూములు మాకు ఇవ్వండి



**- ఆర్డీవో కార్యాలయం వద్ద ఎక్లాస్పూర్ దళితుల ఆందోళన**

**మంథని - ప్రభాతవార్త:** మండలంలోని ఎక్లాస్పూర్ గ్రామశివారులోని 32 సర్వేనంబర్‌లో 30 సంవత్సరాల క్రితం దళితులకు పట్టాలుఇచ్చి నేడు తెలంగాణ దశాబ్ది వేడుకల పేరుతో తమ పట్టాలను రద్దు చేసి ఇతర కులాలవారికి కేటాయించటాన్ని నిరసిస్తూ శుక్రవారం గ్రామానికి చెందిన దళితులు ఆర్డీవో కార్యలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్లాస్పూర్ గ్రామ శివారులోని 32 సర్వేనంబర్‌లో 30 సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం నిరుపేద దళితులను గుర్తించి వారికి నివాశస్థలాలను కేటాయించిందని ఆనాడు పట్టాలు ఇచ్చిన భూమి సక్రమంగా లేకపోవటంతో చదును చేసుకుంటు దళితులు తమ భూమిని కాపాడుకుంటున్నారని వారు తెలిపారు. తమకు కేటాయించిన స్థలంలో ఏలాంటి ఇంటినిర్మాణాలు చేసుకో లేదని సాకు చూపెడుతూ తమకు ఇచ్చిన పట్టాలను రద్దు చేస్తూ వాటి స్థానంలో కొత్తవారికి కేటాయించాన్ని వారు ఖండించారు. తమకు కేటాయించిన స్థలం 5.30ఎకరాలు ఉండగా దానిలో కేవలం మాలలకు కేటాయించిన 2ఎకరాల స్థలాన్ని మాత్రమే ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఇతరులకు పంపిణీ చేస్తుందని వారు ఆరోపిస్తున్నారు. తమకు కేటాయించిన స్థలాన్ని ప్రభుత్వం తిరిగి తీసుకుని ఇతరులకు పట్టాలు ఇవ్వటాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని తమకు కేటాయించిన భూములను ప్రభుత్వం లాక్కొంటే తాము చూస్తూ ఊరుకోమని అవసరమైతే ప్రాణ త్యాగం చేసైన తమ భూములను తాము దక్కించుకుంటామని వారు పేర్కొన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ చొరవచూపి తమకు న్యాయం చేయాలని కోరుతూ వారు ఆర్డీవో కార్యాలయం ఏవో కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన జంజర్ల శేఖర్ జంజర్ల సమ్మయ్య, జంజర్ల శంకర్, జంజర్ల రాములు, లక్ష్మణ్, పసరగొండ మల్లేష్, ఆర్ల శంకరయ్య, ఎరుకల గట్టయ్య, మాదరి గట్టయ్య, జంజర్ల బానమ్మ, ధాంక సుగుణ,ధాంక శంకర్‌తో పాటు పలువురు దళితులు పాల్గొన్నారు.

## ముందస్తుగా కాంగ్రెస్ నాయకుల అరెస్ట్



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** మంచిర్యాల జిల్లా సమావేశానికి ముఖ్యమంత్రి కెసిఆర్ వెళ్తున్న సందర్భంగా సుల్తానాబాద్‌లోని కాంగ్రెస్ నాయకులను శుక్రవారం ఉదయం ముందస్తుగా అరెస్ట్ చేశారు. అనంతరం వాహనంలో జూలపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి మంచిర్యాల సమావేశానికి వెళితే మమ్మల్ని అరెస్ట్ చేయటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. విద్యార్థుల అమరవీరుల త్యాగాలను గుర్తించి సోనియమ్మ తెలంగాణను ఇచ్చిందని, అలాంటి తెలంగాణలో కెసిఆర్ దుర్మార్గపు పాలన సాగిస్తున్నాడని, రానున్న రోజుల్లో ప్రజలు తప్పక గుణపాఠం చెబుతారని అన్నారు. అరెస్టయిన వారిలో అంతటి అన్నయ్య గౌడ్, చిలుక సతీష్, కుమార్ కిషోర్, చింతల రాజు, బొంగోని అనిల్, శ్రీనివాస్ తదితరులున్నారు.

## దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం

**- టిడిపి నాయకుడు రాజయ్య**



**మంథని రూరల్ - ప్రభాతవార్త:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంథని నియోజకవర్గంలో గురువారం నిర్వహించిన చెరువుల పండుగ పేరుతో చెరువుకట్టలపైన నిర్వహించి కార్యక్రమంలో ప్రజాధనం దుర్వినియోగం అయిందని తెలుగుదేశం పార్టీ పెద్దపల్లి పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మెండే రాజయ్య ఆరోపించారు. శుక్రవారం మండలంలోని కాకర్లపల్లి గ్రామంలోని రెడ్డి చెరువు కట్టపైన ఉన్న తుమ్మచెట్లను, పిచ్చిమొక్కలను ఏలాంటివి తోలగించకుండా చెరువులో నీరు లేకున్నను దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం పరిచారని ఆయన పేర్కొన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కే ంద్రాల్లో నెలల తరబడి కుప్పలు వెక్కిరిస్తున్నను వాటిని కొనుగోలు చేయలేని ప్రభుత్వం ఉత్సవాల పేరుతోకోట్ల దనాన్ని వృధా చేస్తుందన్నారు. రైతులు పడే ఇబ్బందులు ఏమాత్రం పట్టించుకోని ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజలను మభ్యపెడుతుందని ఆయన పేర్కొన్నారు.

## సిఎం వాగ్ధానాలపై స్పష్టమైన వైఖరిని తెలియజేయాలి


**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** గత ఎన్నికల సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియాకు వచ్చిన సిఎం కెసిఆర్ ఇచ్చిన వాగ్ధానాలపై స్పష్టమైన వైఖరిని తెలియజేస్తూ ప్రకటన చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల సొంతింటి కలను నెరవేర్చాలని, వారి రెండు గుంటల భూమి ఇవ్వాలని, మారు పేర్లపై పని చేసే కార్మికులకు వారి సొంత పేర్లపై రెగ్యూలరైజ్ చేయాలని, నూతన ఆరు అండర్ గ్రౌండ్ గనులను ఒకే రిమోట్ బటన్ నొక్కి ఇంకా ప్రారంభానికి నోచుకోలేఇన గనులను ప్రారంభించాలని, సింగరేణి కార్మిక ఉద్యోగి డిపెండెంట్ల వయస్సును 40 సంవత్సరాలకు పెంచాలని, కార్మిక కుటుంబాలకు మిషన్ భగీరథ నీళ్లను సరఫరా చేయాలని, సింగరేణికి, విద్యుత్ సంస్థల నుంచి రావాల్సిన దాదాపు 22వేల కోట్ల రూపాయల బకాయిలను వచ్చే విధంగా ఆ సంస్థల అధికారులను ఆదేశించాలని, వారసత్వ ఉద్యోగాల్లో అందరికీ అవకాశం కల్పించాలని, మెడికల్ అన్‌ఫిట్ నిబంధనలను సడలించాలని డిమాండ్ చేశారు.

## ఒక పక్క మాభూములు మాకే ఇవ్వాలని ఆందోళన

**మరో పక్క ఆ భూముల్లో పట్టాలు పంపిణీ చేసి అధికారులు**



**మంథని - ప్రభాతవార్త:** తమకు కేటాయించిన భూములను తమకే ఇవ్వాలని గత 30 సంవత్సరాల నుండి ఆ భూములను తాము కాపాడుకుంటూ చదును చేసుకుంటున్నామని మండలంలోని ఎక్లాస్పూర్ గ్రామ శివారులోని 32 సర్వేనంబర్‌లోని 40పాట్లకు సంబంధించిన దళితులు ఆర్డీవో కార్యాలయం వద్ద శుక్రవారం ఆందోళన చేస్తుండగానే మరో పక్క తెలంగాణ దశాబ్ది ఉత్సవాల వేడుకల్లో అదే స్థలంలో అధికారులు ఇండ్లులేని నిరుపేదలకు పట్టాలు పంపిణీ చేశారు. తమకు 30 ఏండ్ల క్రితం ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను ప్రస్తుతం అధికారులు రద్దు చేయటం వెనుక కుట్ర దాగి ఉందని తమకు అన్యాయం చేసే విధంగా కొంతమంది వ్యవహరిస్తున్నారని తమకు న్యాయం చేయాలని తమ భూములు తమకే ఇవ్వాలని గత రెండు రోజుల నుండి ఎక్లాస్పూర్ గ్రామానికి చెందిన దళితులు ఆందోళన చేస్తున్నారు. కాగా శుక్రవారం జరిగిన సంక్షేమ సంబరాల్లో భాగంగా 32 సర్వేనంబర్‌లో ఎక్లాస్పూర్ గ్రామానికి చెందిన ఇండ్లులేని నిరుపేదలకు రెవెన్యూ అధికారులు జడ్పీ చైర్మన్ పుట్ట మదు చేతుల మీదుగా పట్టాలు అందించారు.

### ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

**మంథని - ప్రభాతావార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ మంచిర్యాల జిల్లా పర్యటనకు వస్తే కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేయటం సిగ్గుచేటని యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వారితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌లో ఉంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన దాన్యాం కల్లాల్లో కాంటాలు కాక రోదిస్తుంటే బిఆర్ఎస్ నాయకులు దశాబ్ది ఉత్సవాల పేరుతో సంబురాలు చేసుకోవటం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కాంగ్రెస్ పార్టీకి భయపడుతున్నాడని అందుచేతనే ఎక్కడ సమావేశాలు జరిగినా చుట్టుపక్కల జిల్లాల్లో కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేస్తున్నారని వారు పేర్కొన్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో పోలు శివ, పెంటరి రాజు, గుండా రాజు, తేజ పటేల్, మబ్బు తిరుపతి తదితరులు ఉన్నారు.






### ఆడబిడ్డ వివాహానికి

## ఆర్థిక సహాయం అందించిన బొద్దుల లక్ష్మణ్



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని గౌడ వీధికి చెందిన పూదరి స్వప్న రమేష్ గౌడ్‌ల కూతురు సుమన్య వివాహానికి ఆర్థిక సహాయం అందించాలని స్థానిక నాయకులు కెసిఆర సేవా దళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి మండల జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ను కోరగా, వెంటనే స్పందించి కెసిఆర్ సేవా దళం నాయకుల ద్వారా వారికి ఆర్థిక సహాయం, చీరను అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు బొద్దుల లక్ష్మణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మేర్గు యాదగిరి, కెసిఆర్ సేవా దళం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు బింగి రాజు, ప్రధాన కార్యదర్శి చాతల్ల కాంతయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్, జిల్లా నాయకులు అమరగాని శ్రీనివాస్ గౌడ్, పొన్నం సంపత్, ముత్యం వినోద్ గౌడ్ తదితరులున్నారు.

## సిఎం కేసీఆర్ పర్యటన నేపథ్యంలో అరెస్టులు



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ మంచిర్యాల పర్యటన నేపథ్యంలో పెద్దపల్లి హనుమాన్ నగర్‌లోని ఇంటిలో మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణా రెడ్డిని, నాయకులను శుక్రవారం పెద్దపల్లి పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ అరెస్ట్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రైతులకు వరి ధాన్యంలో న్యాయం చేయక సిఎం కెసిఆర్‌కు వణుకు పుట్టి బిజెపి నాయకులను, కార్యకర్తలను అరెస్ట్ చేయడం ఆయన విజ్ఞతకే వదిలేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో ఆయనకు ప్రజలు, రైతులు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అరెస్ట్‌లో బిజెపి నాయకులు భయపడరని అన్నారు. అరెస్టయిన వారిఓల నాయకులు ఠాకూర్ రామ్ సింగ్, మండల పార్టీ అధ్యక్షులు పరుస సమ్మయ్య, జిల్లా నాయకులు జంగా చక్రధర్ రెడ్డి, పల్లె సదానందం, బిజెపి మైనారిటీ మోర్చ జిల్లా అధ్యక్షులు ఎండి.ఫహీం, శ్రీనివాస్, వడకాపురం ఆనంద్, బండ కరుణాకర్, నూనేటి వెంకటేష్ తదితరులున్నారు.

## మంథని డిపోలో విలేజ్ బస్ ఆఫీసర్స్ వినూత్న కార్యక్రమం

**మంథని - ప్రభాతవార్త:** మంథని ఆర్టీసీ బస్‌డిపోలో విలేజ్ బస్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో శు క్రవారం కార్యక్రమాని ్న నిర్వహించారు. ఈ సందర్భంగా విలేజ్ బస్ ఆఫీసర్స్ గ్రామాల్లోని ప్రజలకు ఆర్టీసీ బస్సులపైన అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టే విధంగా చూస్తారు. వీరికి ప్రత్యేకంగా కిట్‌బ్యాగ్‌లను అందించారు. గ్రామాల్లోని ప్రజలు ఆర్టీసీ బస్సులను ఉపయోగించుకునే లా వారిని చైతన్యపర్చుటానికి విలేజ్ బస్ ఆఫీసర్స్ తమ విధులను నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం శ్రీనివాస్, మండల డిప్యూటీ తాహసీల్దార్ గిరి, డిపో అసిస్టెంట్ మేనేజర్ గ్యారేజీ ఇంఛార్జీ రామస్వామి, విలేజ్ బస్ ఆఫీసర్లు కెకె రెడ్డి, బికె స్వామి, శ్రీనివాస్, సమ్మయ్య, గోపాల్, రవితేజతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి

*తిరుమలగిరి 09 ప్రభాతవార్త*



ఈ నెల 12న తుంగతుర్తిలో నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కృష్ణ ఫౌండేషన్ చైర్మెన్ కృష్ణవేణి ఇస్మాయిల్ అన్నారు. పేద మధ్య తరగతి గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించడానికే కృష్ణవేణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అన్ని రకాల జబ్బులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తామని చెప్పారు. శుక్రవారం తిరుమలగిరి మండల కేంద్రంలో మెగా వైద్య శిబిరం కరపత్రాలను ఆవిష్కరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజెయు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇస్మాయిల్, జిల్లా ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, టియుడబ్ల్యూజె హెచ్-143 మండల అధ్యక్షులు సుధీర్, సభ్యులు అభిలాష్ తదితరులు ఉన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేత

*శాలిగౌరారం 09 ప్రభాతవార్త*



ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగు నింపాలనే సంకల్పంతో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ మామిడి తేజస్విని అన్నారు. శుక్రవారం ఎంఎ డిఓ కార్యాలయంలో చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సిఎం కెసిఆర్ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. సిఎం కెసిఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం సర్పంచ్ బట్ట హరిత వీరబాబు, ఊట్కూరు సర్పంచ్ వేముల లింగయ్య, తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపిడిఓ లక్ష్మయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా కాంగ్రెస్ పార్టీ

*జాజిరెడ్డిగూడెం 09 ప్రభాతవార్త*



ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు నాగరి గారి ప్రీతం అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు ఈద అన్వేష్ కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి రూ.15 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు ధరూరు యోగనందచార్యులు, తుంగతుర్తి నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మోరపాక సత్యం, ఎల్సోజు నరేష్, జిల్లా నాయకులు తిరుమల కిషన్‌రావు, మండల ఉపాధ్యక్షులు దాసరి సోమయ్య, జాజిరెడ్డిగూడెం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శిగ నసీర్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు నర్సింగ కృష్ణమూర్తి, బైరబోయిన మహారాజ్, కమటం రాజు, మద్దెల రవి, దొనకొండ వెంకన్న, నెల్లుట్ల శేఖర్, నిమ్మల కుమార్, పసుల అశోక్ యాదవ్, కోడి కుమార్, మద్దెల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయండి..ఉత్సవాలు జరుపుకోండి

*తిరుమలగిరి 09 ప్రభాతవార్త*



తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఇక్కడికి వచ్చినప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేసి ఆ తర్వాత దశాబ్ది ఉత్సవాలు జరుపుకోవాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి ఏపూరి సోమన్న డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుమలగిరిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుమలగిరి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని ఇంతవరకు చేయలేదని, బస్సు డిపో ఏమైందని ప్రశ్నించారు. పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, రైతులకు రుణమాఫీ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఉత్సవాలు జరుపుతున్నారని అన్నారు. ఉత్సవాలు దొరలకు బాధలు ప్రజలకు అని తెలిపారు. తిరుమలగిరిలో జరిగిన అభివృద్ధిపై చర్చకు పిలిస్తే మాట్లాడడానికి ఎప్పుడైన సిద్ధమేనని సవాల్ విసిరారు. తిరుమలగిరి మండలంలో దళిత బంధులో జరిగిన అవినీతి అక్రమాలపై దళితుల సొమ్ము వారికి చేరే వరకు ప్రశ్నిస్తూనే ఉంటామని చెప్పారు. దళిత బంధు కాజేసిన వారిపై అధికారులు విచారణ జరపాలని డిమాండ్ చేశారు. దళిత బంధులో జరిగిన అవినీతి అక్రమాలను ప్రశ్నించిన వారిని నా కొడుకులంటూ ఎమ్మెల్యే అనడం అహంకారానికి నిదర్శమన్నారు. మాదిగలకు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పేంత వరకు ఉద్యమిస్తూనే ఉంటామన్నారు. ప్రశ్నించిన వారిపై దాడులు చేసిన ఎమ్మెల్యేకు ప్రజలు ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పుతారని అన్నారు. తిరుమలగిరి మున్సిపాల్టీ ఏర్పడిన పనుల భారం తప్ప ప్రజలకు ఒరిగేది ఏమి లేదన్నారు. రానున్న ఎన్నికలలో స్థానికులకు స్థానికేతరులకు మధ్య పోటీ అని చెప్పారు. దశాబ్ది ఉత్సవాలు కాదు దండిగ ఉత్సవాల పేరుతో శతాబ్ది ఉత్సవాల వందల కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని చెప్పారు. ఎందరో అమరుల త్యాగాల ఫలితం తెలంగాణ ఏర్పడిందన్నారు. పూర్వం పాత తిరుమలగిరి మున్సిపాల్టీ ఆఫీస్ అక్కడి నుండి తీసివేయడం వల్ల తిరుమలగిరి కళ తప్పుతుందని అక్కడే నుండే మున్సిపాల్టీ ఆఫీసును కొనసాగించాలన్నారు. రైతు వేదికలలో రైతులతో వ్యవసాయ అధికారులు చర్చించి ఏ పంటలు వేసుకోవాలో అవగాహన కల్పించుకోవడానికి ఏర్పాటు చేసిన రైతు వేదికలు నేడు అసాంఘీక కార్యక్రమాలకు తప్ప రైతులకు ఉపయోగపడేవి లేవన్నారు. నామినేషన్ పత్రాలతో వచ్చిన కిషోర్‌కు వందల కోట్లు ఏలా వచ్చాయో చెప్పాలన్నారు. దళితులకు క్షమాపణ చెప్పేంత వరకు ఉద్యమాలు ఆగవని అన్నారు. తుంగతుర్తి నియోజరవర్గంలో 50 నుండి 60 వేల ఓట్లు మాదిగ మరియు ఉప కులాలు ఉన్నాయని మాదిగ సామాజిక వర్గానికి చెందిన నాకు అవకాశం కల్పించి నన్ను ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. తుంగతుర్తి అభివృద్ధి జరగాలంటే ఈ ప్రాంత వాసులనే గెలిపించాలని త్వరలో ప్రజలకు వైఎస్సార్ సిద్ధాంతాలు షర్మిలమ్మ ఆశయాల గురించి వివరిస్తామని చెప్పారు. ఈ ప్రాంతంలో ధనిక పేద ఎవరు ఇళ్లు నిర్మించుకున్న ఇంటి వద్దకే ఇసుక వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నేటి నుండి వైఎస్సార్ టిపి ఇంటింటా కార్యక్రమం జరగాల్సి ఉండగా వారం రోజుల తర్వాత నిర్వహిస్తామని ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరిని కలిసి వైఎస్సార్ టిపి సిద్దాంతాలు తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దున్నపోతుల చంద్రశేఖర్, పరమేష్, అక్బర్, మోహన్, దీలిప్, ప్రేమ్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

*నూతనకల్ 09 ప్రభాతవార్త*



ఈ నెల 12న తుంగతుర్తి మండల కేంద్రంలోని శ్రీ విద్యాభారతి ఉన్నత పాఠశాల ఆవరణలో కృష్ణవేణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కృష్ణవేణి ఫౌండేషన్ చైర్మెన్ ఎస్.కృష్ణవేణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద విగ్రహానికి పూలమాల వేసి మెగా హెల్త్ క్యాంపుకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. అపోలో స్పెక్ట్రా సౌజన్యంతో సాధారణ వైద్య సేవలతో పాటు గుండెకు సంబంధించిన వాటిపై కూడా ఉచితంగా వైద్య సేవలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా గుండెకు సంబంధించిన 2డి ఈకో, ఈసిజి, ఆర్‌బిఎస్, బిపి చెక్ అప్ తదితర వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. హైదరాబాద్‌కు చెందిన అపోలో డాక్టర్లు మెగా హెల్త్ క్యాంపులో పాల్గొంటున్నారని కావున ఈ ఉచిత వైద్య సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అందుకోసమే ఈ మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నామని అన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ ఉపాధ్యక్షులు ఇస్మాయిల్, జర్నలిస్టులు కళ్లెం శంభారెడ్డి, మారగాని రమేష్, సైదులు, పిట్టల మహేష్, మరికంటి నవీన్, రమేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు పరామర్శ

*నూతనకల్ 09 ప్రభాతవార్త*



మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరబోయిన పర్వతాలు కుమారుడు సందీప్, మరికంటి సైదమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబాలను శుక్రవారం టిపిసిసి ఎస్‌సి సెల్ చైర్మెన్ నాగరిగారి ప్రీతం, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ పరామర్శించి ఆర్థికసాయంగా పది వేల రూపాయలను ఆ కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, తండు శ్రీను, బొడ్డుపెల్లి అంజయ్య, పసుల అశోక్ యాదవ్, బద్రి, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## వెలిశాలలో బడిబాట

*తిరుమలగిరి 09 ప్రభాతవార్త*

మండలంలోని వెలిశాల ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ప్రభుత్వం నుండి విద్యార్థులకు ఉదయం రాగిజావా అల్పహారాన్ని అందిస్తుందన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు హైస్కూల్ విద్యార్థులకు ప్రభుత్వం నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ ఉచితంగా అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయులు శ్రావన్‌కుమార్, సోమయ్య, ఉపాధ్యాయులు మల్లయ్య, రామాంజనేయులు, దస్తగిరి, ఎల్లమ్మ, అనితకుమారి, ఉపేందర్, అటెండర్ యాకుబ్, అంగనివాడి ఉపాధ్యాయులు సురక్షిత, వీరమ్మ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో ప్రభుత్వ ఉద్యోగి మృతి

రామడుగు ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గత 13 సంవత్సరాలుగా అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న అబ్దుల్లా (55) శుక్రవారం కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఆకస్మత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఆ సమయంలో కార్యాలయ సిబ్బంది మొత్తం గంగాధర ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన తెలంగాణ దశాబ్ది వేడుకల్లో పాల్గొన్నారు. దీంతో అబ్దుల్లా ఒక్కడే కార్యాలయంలో ఉండి విధులకు హాజరయ్యారు. అందరితో కలివిడిగా ఉండే అబ్దుల్లా గుండెపోటుకు గురై మృతి చెందడంతో తోటి ఉద్యోగులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు కార్యాలయ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## జూన్ 12 నుంచి 20 వరకు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు జూన్ 12 నుంచి 20 వరకు జరుగుతాయని జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యూకేషన్ ఆఫీసర్ కల్పన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 16 సెంటర్లలో ఉదయం, సాయంత్రం పరీక్షలు జరుగుతాయని, ఉదయం 9గంటల నుంచరి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు పరీక్షలు జరుగనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 4126 మంది, రెండవ సంవత్సరం విద్యార్థులు 2255 మొత్తం 6381 మంది విద్యార్థులు హాజరవుతారని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా పరీక్షల కమిటీ ఒక ఫ్లయింగ్ స్క్వాడ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించడం జరిగిందని అన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ పరీక్ష నిర్వహణలో పాల్గొంటారని, ప్రతి సెంటర్‌లో విద్యార్థులు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. సిసి కెమరాల నిఘాలో పరీక్ష ప్రశ్నా ప్రతాలు తెరవబడుతాయని, ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అన్ని సెంటర్లలో మంచినీటి సౌకర్యం, నిరంతరం విద్యుత్, వైద్య సదుపాయాలు కల్పించడం జరిగిందని, షెడ్యూల్ ప్రకారం పరీక్షలను పకడ్బందీగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

## పలు శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే సీతక్క

గోవిందరావుపేట, ప్రభాతవార్త :





గోవిందరావుపేట మండలంలోని పసరా గ్రామంలో పీఎస్ఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం బుర్ర వేణు కుమార్తె కుమారుడు పంచ కట్టు, నూతన వస్త్రాలంకరణ మహోత్సవానికి ఎమ్మెల్యే సీతక్క హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఉజ్వల భవిష్యత్తులో చక్కగా రాణించాలని ఎలాంటి ఆటంకాలు లేకుండా భవిష్యత్తు కొనసాగాలని దీవించారు. అదేవిధంగా కొండిరెడ్డి చెన్నారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జరుగుతున్న తాడ్వాయి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గంటా సాయిరెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పెళ్ళంటే నూరెళ్ళ పంట అని వధువరులు ఒకరినొకరు అర్థం చేసుకుని కలకాలం కాపురం ఉండాలని దీపించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్, ఇంత క్రింతి,గ్రామ అధ్యక్షులు, ఉపసర్పంచ్ బద్ధం లింగారెడ్డి, సదా శివుడు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట ఈనాడు పత్రిక విలేకరి ఆకినపల్లి సంపత్ తండ్రి ఆకినపల్లి రాజేశ్వర్ రావు మృతి చెందగా మృతుని పార్థీవ దేహానికి మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అదే విధంగా జమ్మికుంట మున్సిపల్ బిల్ కలెక్టర్ మొగిలయ్య మామ పురెల్ల రాజమల్లు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, స్థానిక కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్, భోగం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిసె కాలిపోయిన కుటుంబానికి బాసటగా నిలిచిన కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన ఊరేటి లక్ష్మణ్ పూరి గుడిసె ప్రమాదవశాత్తు కాలిపోవడంతో ఇంట్లో ఉన్న నిత్యవసర సరుకులు, బట్టలు మొత్తం కూడా కాలిపోయి ఆ కుటుంబ రోడ్డున పడింది. దీంతో ఆ కుటుంబానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదేశాలతో కాంగ్రెస్ బిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ బాసటగా నిలిచారు. 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను శుక్రవారం అందజేశారు. ప్రభుత్వం ఈ నిరుపేద కుటుంబానికి అండగా నిలవాల్సిన బాధ్యత ఉందని, యుద్ధ ప్రాతిపదికన ఈ కుటుంబానికి డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్ద మనస్సుతో దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బోయిన శ్రీనివాస్, తమన కుమార్, ఉప్పుల వెంకటేష్, లైశెట్టి మహేష్, పల్లె నాగేష్ తదితరులున్నారు.

## ఛలో ఉస్మానియా గోడపత్రిక ఆవిష్కరణ

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 8 ప్రభాతవార్త :




నేడు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో తెలంగాణ రాష్ట్రంలో వివిధ యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించబోతున్న ఛలో ఉస్మానియా మహాసదస్సు గోడపత్రిక ఆవిష్కరణ గురువారం కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల జేఏసీ నాయకులు విడుదల చేయడం జరిగింది. ఈసందర్భంగా కేయూ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ పి.కరుణాకర్‌రావు మాట్లాడుతూ ఉన్నత విద్యార్హతలుకలిగిన కాంట్రాక్టు అధ్యాపకులు 20ఏళ్లకు పైగా అనుభవం ఉన్నప్పటికీ రెగ్యులరైజేషన్‌కు నోచుకోవడం శోచనీయమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు. సదస్సులో సుప్రీం కోర్టు మాజీ జడ్జి సుదర్శన్‌రెడ్డి, ప్రొ.హరగోపాల్, అల్లంనారాయణ, కె.శ్రీనివాస్, టి.పాపిరెడ్డి, ప్రొ.రామచంద్రం, ప్రొ.సత్యనారాయణ, ప్రొ.సి.ఖాసీం, ప్రొ.కిషన్‌తోపాటు వివిధ యూనివర్సిటీల కాంట్రాక్టు అధ్యాపక జేఏసీ నాయకులు పాల్గొంటారని తెలియచేశారు. కార్యక్రమంలో డా.బైరెడ్డి నిరంజన్, డా.మామిడి లింగయ్య, డా.మాదాసి కనకయ్య, డా.వెంకట్‌గోపీనాథ్, కన్వీనర్ డా.సాదు, రాజేష్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని సువర్ణ ఫంక్షన్ హాల్‌లో మేకల రణధీర్ - అంజలి వివాహం శుక్రవారం జరుగగా వివాహ వేడుకలకు ఇల్లందకుంట ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్ హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాతర్లపల్లి ఎంపిటిసి ఎక్కటి సంజీవ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సామాల రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితున్ని పరామర్శించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని బాపూజీనగర్‌కు చెందిన చిట్యాల శంకర్ అనారోగ్యంతో బాధ పడుతూ మంగళవారం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చేరగా, విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆయనను శుక్రవారం పరామర్శించారు. నిమ్స్ ఉన్నత వైద్య అధికారులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా కోరారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని, తాము మీకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. శంకర్ ఆరోగ్యం పూర్తిగా త్వరలోనే కోలుకుంటుందని, అధైర్యపడొద్దని ధైర్యం చెప్పారు. ఆయన వెంట అంతర్గాం మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్ గౌడ్ తదితరులున్నారు.

## కూడళ్ల అభివృద్ధి పనులలో వేగం పెంచండి

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:



గ్రేటర్ నగరంలోని జరుగుతున్న పలు జంక్షన్ల అభివృద్ధి పనులలో వేగం పెంచాలని జీడబ్ల్యూఎంసి కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి నగరంలో ఏర్పాటు చేస్తున్న పలు జంక్షన్లను పరిశీలించి సుందరీకరంగా ఏర్పాటు చేయుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ నగరంలో 8 ప్రాంతాల్లో కొనసాగుతున్న జంక్షన్ల అభివృద్ధి సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఉపస్థితిలో ఉన్న స్థలంలో అత్యంత సుందరీకరంగా తీర్చిదిద్దే విధంగా జంఒక్షన్‌లను అభివృద్ధి చేయాలన్నారు. ఎంజిఎం జంక్షన్‌ను కమీషనర్ పరిశీలించి ఒక పక్క డాక్టర్, నర్సు, పెషెంట్ పైలాన్, మరో పక్క సఫాయి అన్నకు సలాం పైలాన్ ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. అదేవిధంగా కొత్తవాడ జంక్షన్‌లో కొండ లక్ష్మణ్‌బాపూజి చేనేత చేనేతన్న, విగ్రహాలు ఏర్పాటు చేయాలని వెంకట్రామ జంక్షన్, ఎస్ఎన్ఎం క్లబ్ జంక్షన్, ఏనుమాముల బాలాజీ జంక్షన్‌లను పరిశీలించి జంక్షన్‌లను సుందరీకరించడంతో పాటు కొత్త తరహా ప్లాంట్లెను, శిల్పాలను ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, కృష్ణరావు, సిపి వెంకన్న, సీఎం హెచ్‌వో రాజేష్, ఈఈలు శ్రీనివాస్, సంజయ్‌కుమార్, స్మార్ట్ సిటి పిఎం ఈ ఆనంద్, వోలేటి పాల్గొన్నారు.

# దశ దిన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా, ప్రభాతవార్త. జూన్ 9:

అనుముల మండలం చల్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రావుల శ్రీనివాస్‌యాదవ్ మాతృమూర్తి దశ దిన కర్మలో శుక్రవారం ఎమ్మెల్యే నోముల భగత్ పాల్గొన్నారు. ఈసందర్భంగా అమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి అమె ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కట్టెబోయిన గురవయ్యాయాదవ్, పెద్దబోయిన శ్రీనివాస్‌యాదవ్, గుండెబోయిన కోటేష్‌యాదవ్, కూరాకుల వెంకటేశ్వర్లు, నడ్డి బాలరాజుయాదవ్, రావిళ్ల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# దశ దిన కర్మలో పాల్గొన్న మాజీ సీఎల్‌పీ నేత జానా

హాలియా, ప్రభాతవార్త. జూన్ 9:



అనుముల మండలం చల్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రావుల శ్రీనివాస్‌యాదవ్ మాతృమూర్తి దశ దిన కర్మలో శుక్రవారం మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా అమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి అమె ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, రాష్ట్ర యువ నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, చింతల చంద్రారెడ్డి, బైకానీ లక్ష్మయ్యయాదవ్, మట్టారెడ్డి, వెంపటి శ్రీనివాస్, పోదిల కృష్ణ, సపావత్ పాండునాయక్, బ్రహ్మారెడ్డి, కుందూరు రాజేందర్‌రెడ్డి, రిక్కల సుధాకర్‌రెడ్డి, పగడాల నాగరాజు, కోట నాగిరెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, రాంమూర్తియాదవ్ కుమారులు కోటేష్‌యాదవ్, నగేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలి

హాలియా, ప్రభాతవార్త. జూన్ 9:

ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుంటేనే భవిష్యత్‌లో పేదవారికి విద్య అందుతుందని హాలియా మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ గౌని సుధారాణిరాజారమేష్, సూపర్‌వైజర్ రమాదేవిలు అన్నారు. శుక్రవారం హాలియా-1, అనుములతండా, పేరూరు, అలీనగర్, హాలియా-6 అంగన్‌వాడీ కేంద్రంల అధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో 2, 3 సంవత్సరాల పైన పిల్లల నమోదు చేయడం కోసం ర్యాలీ నిర్వహించి ప్రీ స్కూల్ ప్రాముఖ్యతను అనగా అట పాటలతో విద్య నేర్పించడం వల్ల పిల్లలు మానసిక, శారీరక, సాంఘీక అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. 2,3 సంవత్సరాల పైన పిల్లలను అంగన్‌వాడీలో చేర్పించాలని విద్యతో పాటు ఉదయం ఉడికించిన గుడ్లు, మధ్యాహ్నం భోజనం, 3 గంటలకు మురుకులను ఇస్తారని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి, స్కూల్ టీచర్స్ రాంమూర్తి, గంగనాచారి, దుర్గయ్య, సుందరయ్య, గోవింద్, అంగన్‌వాడీ టీచర్స్ వజ్రమ్మ, కల్పన, నర్మద, విజయ, ఏడబ్ల్యూహెచ్ శంకరమ్మ, పిల్లలు, మహిళలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ ప్రజా గర్జన సభను విజయవంతం చేయాలి

చిలుకూరు, జూన్ 9 ప్రభాతవార్త ;



ఈ నెల 11న కొత్తగూడెంలో జరిగే సిపిఐ ప్రజా గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో సిపిఐ ప్రజా గర్జన గోడ పత్రికను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలో సింగరేణి ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణకు వ్యతిరేఖంగా బయ్యారం ఉక్కుకర్మాగారం, గిరిజన విశ్వవిద్యాలయం లాంటి ఉన్నత విద్యాసంస్థలను ఏర్పాట్ చేయాలని కేంద్ర ప్రభుత్వ సంస్థలైన బ్యాంకులు,ఎల్ఐసిరైల్వే టెలికామ్, విమాన సంస్థలు,రక్షణ రంగాలను ప్రైవేటీ కరణ చేయవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్‌నాయకులు దొడ్డా నారాయణరావు, సిపిఐ కార్యదర్శులు ఎస్‌కె సాయబెల్లి, చిలువేరు ఆంజనేయులు, కస్తూరి సత్యం, కట్టకోల నాగేశ్వరావు, ఎస్‌కె మౌలానా, ముత్తారెడ్డి దొడ్డా నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంబురాలు కాదు.... ప్రజల ఘెస సంబురాలుః బీఎస్‌పీ

హాలియా, ప్రభాతవార్త. జూన్ 9:

తెలంగాణ సంక్షేమ సంబురాలు కావు.... తెలంగాణ ప్రజల ఘెస సంబురాలని బహుజన సమాజ్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అదిమళ్ల వెంకటేశ్ అన్నారు. శుక్రవారం హాలియాలోని అర్‌అండ్‌బి అతిథి గృహంలో నియోజకవర్గ అధ్యక్షులు తంగేళ్ల సత్యనారాయణరాజు అధయక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 9 సంవత్సరాల పరిపాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల వారికి కేటాయించిన బడ్జెట్‌ను బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు వివరిస్తారా అని ప్రశ్నించారు. గురుకుల పాఠశాల భవనాలకి కేటాయించిన బడ్జెట్ మీ వర్గాల వారికి టెండర్స్ రాలేదని రద్దు చేసిన పార్టీ బీఆర్‌ఎస్ పార్టీ అని అన్నారు. కేటాయించిన సంక్షేమ బడ్జెట్‌పై బహిరంగ చర్చకు మేము సిద్ధం.... బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు సిద్ధమా అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ చేస్తున్న మోసాలను బీఎస్‌పీ పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుందన్నారు. కార్యక్రమంలో నియోజకగరన ప్రెసిడెంట్ బత్తుల ప్రసాద్, నియోజకవర్గ జనరల్ సెక్రటరీ ముదిగొండ వెంకటేశ్వర్లు, కుక్కమూడి ముత్యాలు, ఏర్పుల నాగరాజు, వల్కి సుధాకర్, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలి

చిట్యాల, జూన్ 9 ప్రభాతవార్త




అన్ని వసతులు, అర్హులైన ఉపాధ్యాయులు కలిగిన ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులు తల్లిదండ్రులను ప్రోత్సహించాలని జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోగికార్ మాధవి అన్నారు. ఈ నెల 3వ తేదీ నుండి చేపట్టిన బడిబాట బడిబాట ఉత్సవాలు శుక్రవారం ముగిశాయి. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయడం ఒసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అందుకు విద్యార్థులు తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను అధిక సంఖ్యలో చేర్పాలని కోరారు. బడిబాట కార్యక్రమం సందర్భంగా పట్టణంలోని ఇంటింటికి వెళ్లి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎరుకలను వృత్తి ప్రోత్సాహక పథకం జాబితాలో చేర్చాలి

చిట్యాల, జూన్ 9 ప్రభాతవార్త

ఎరుకలను కులవృత్తిదారులుగా గుర్తించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కులవృత్తుల ప్రోత్సాహక పథకంలో చేర్చాలని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో పలు గ్రామాల్లో వేల సంఖ్యలో ఉన్న ఎరుకలకు చిట్యాలలో ఎరుకుల బాలుర గురుకుల విద్యాలయాలన్ని, నకిరేకల్‌లో ఎరుకల విద్యార్థినిల గురుకుల విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, ప్రతి ఎరుకల కాలనీలో విధిగా ఏకలవ్య స్మారక భవనాలను ఏర్పాటు చేయాలని కోరారు. డబుల్ బెడ్‌రూమ్‌ల కేటాయింపులో ఎరుకలకు 10 శాతం రిజర్వేషన్ ద్వారా ఇండ్లను కేటాయించి ఇవా ్వలన్నారు. అర్హులైన వారందరికీ వారి స్వంత ఇంటి స్థలంలో రూ. 3 లక్షలు కాకుండా రూ. 5 లక్షలు ఇచ్చి ఇండ్లు నిర్మించాలన్నారు. కోనేటి యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కోనేటి నాంచారయ్య, కోనేటి రాములు, బండమీది సైదులు, బిజిలి నాగమణి, కోనేటి పార్వతమ్మ, కోనేటి యశోద, కోనేటి సత్తమ్మ, మానుపాటి పరమేష్, కూరాకుల యాదయ్య, కోనేటి కృష్ణయ్య, కోనేటి రవి, రుద్రాక్షి రామదాసు, ఉంద్రాతి శ్రవణ్, నిమ్మచెట్టు చిరంజీవి, బుడ్డ లింగస్వామి, మానుపాటి శంకర్, కోనేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# దళిత బంధుగా బీసీ బంధు రాబోతుంది

**- విద్య, వైద్యరంగంలో గణనీయమైన అభివృద్ధి**
**- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్**



**వేములవాడ, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో దళితబంధులాగే బీసీ బంధు కూడా రాబోతున్నదని వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సంక్షేమ ఉత్సవాల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో దశాబ్ది ఉత్సవాలు గౌరవంగా జరుపుకుంటున్నామని వచ్చే దశాబ్ది వరకు జరిగే అభివృద్ధి ప్రణాళికలు వేసుకుంటున్నామని అన్నారు. సంక్షేమ పథకాల కోసం అప్పు చేయలేదని కరెంటు, సాగునీరు కోసమే చేసామని వాటి ద్వారా రైతుల, ప్రజలు ఉత్పత్తి పెరిగిందన్నారు. దళితబంధు కార్యక్రమం ప్రభుత్వం వచ్చాక ఆలోచన చేసిన పథకం కాదని 2001లోనే గులాబీ జెండా పుట్టినప్పుడే దళితబంధు పథకం గురించి ఆలోచన చేసి ఇప్పుడు ఆచరణలో పెడుతున్నామన్నారు. రైతుబంధు సన్న, చిన్నకారు రైతుల కోసమే నాడు పేదల దగ్గర భూమిలేని పరిస్థితి కానీ ఇప్పుడు సన్న, చిన్నకారు రైతులు చాలా వున్నారు కానీ వారికి పెట్టుబడి పెట్టుకొనే స్థోమత లేనందువల్ల ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో ఆలోచించి సన్న, చిన్నకారు రైతుల కోసమే సంవత్సరానికి పెట్టుబడి సాయం కింద 10 వేల రూపాయలు ఇవ్వాలని రైతుబంధు పథకం తీసుకొచ్చారన్నారు. వచ్చే కాలంలో పంట దళితబంధు, బిసిబంధులాగా అన్ని వర్గాల ప్రజలకు ప్రోత్సాహం అందిస్తామని సీఎం కేసీఆర్ ఆలోచన చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే రమేష్‌బాబు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఏకైక ఎజెండా అని తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, ఈరోజు తెలంగాణలో సంక్షేమ పథకాలు అందని గడప లేదన్నారు. వనరులు లేని వర్గాల ప్రజలకు వారు కూడా స్వరాష్ట్రంలో గౌరవంగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 57 ఏండ్లకే పెన్షన్లు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు, వితంతువులకు, వృద్ధులకు ఇలా అన్ని వర్గాల వారికి 2 వేల పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం మాత్రమేనన్నారు. ఒక మన నియోజకవర్గంలోనే 58,212 మంది పెన్షనర్లకు సుమారు 800 కోట్లు చెల్లించామని, 65,611 రైతులకు 679 కోట్లు రైతుబంధు చెల్లించామని, రెండు లక్షల మందికి రేషన్ అందుతుందని, 7,912 ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ అందజేసామని, 3,350 మంది లబ్ధిదారులకు రూ.40 కోట్ల గొర్రెలు పంపిణీ చేశామని, 542 కోట్లతో ఇంటింటికి నల్లా ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. దేశంలో ఏ రాష్టంలో లేని విధంగా ఆడపిల్ల పెండ్లికి ఒక లక్ష రూపాయలు మేనమామ కట్నంగా కేసీఆర్ అందించే కార్యక్రమాన్ని ప్రారంభించి మహిళలకు ఆర్థిక చేయూతనిచ్చారన్నారు. వెనుకబడిన బిసి కులాల వారికి బీసీ బంధు కింద ఒక లక్ష రూపాయలు ప్రోత్సాహం అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ మంచిర్యాలలో ప్రారంభించారని మనం కూడా కొంత మందికి ఇక్కడ ప్రారంభించుకుందామని విడతల వారీగా అందరికి నిష్పక్షపాతంగా అందిస్తామన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకుని ఉండాలన్నదే సీఎం కేసీఆర్ ప్రధాన ఉద్దేశమని అందులో భాగమే దళితబంధు, బీసీ బంధు, రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మి, పెన్షన్లు, గొర్రెల పంపిణీ, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల, చేపల పంపిణీ, కంటి వెలుగు ఇలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి రాజు, రాష్ట్ర టెక్స్‌టైల్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మాజీ మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి, జిల్లా బీసీ బంధు, దళితబంధు అధికారులు, అన్ని మండలాల ఎంఆర్‌వోలు, ఎంపిడివోలు, ఎంపిపిలు దోనకంటి ఉమాదేవి, రేవతి, స్వరూప, లావణ్య, వజ్రమ్మ, చంద్రయ్యగౌడ్, జడ్పీటీసీలు నాగం భూమయ్య, మీనయ్య, రవి, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, సెస్ డైరెక్టర్ గంగారాం, దేవరాజం, చరణ్‌రావు, ప్యాక్స్ చైర్మన్లు రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, ఎంపిటిసిలు, పార్టీ మండల అధ్యక్షులు, సర్పంచులు, కౌన్సిలర్లు, రైతుబంధు సమితి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరెట్ పొందిన అధ్యాపకులకు ఘన సన్మానం

**- ముగ్గురు అధ్యాపకులకు డాక్టరెట్**
**- ఇరువురు అధ్యాపకుల క్రమబద్దీకరణ - డీగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి**



**గంభీరావుపేట, ప్రభాతనార్త:** గంభీరావుపేట ప్రభుత్వ డీగ్రీ కాళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్న ముగ్గురికి వివిధ అంశాలలో పరిశోధన పూర్తి చేసినందుకు గాను డాక్టరెట్‌ను వరించినట్టుగా, అలాగే కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న ధర్మపురి, వాణిలను ఉద్యోగుల క్రమబద్ధీకరణలో భాగంగా ప్రభుత్వం రెగ్యులర్ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి శుక్రవారం తెలిపారు. ఇంగ్లీష్ విభాగంలో ప్రొఫెసర్ బబినా బోహ్రా పర్యవేక్షణలో ఇన్వెస్టిగేషన్ ఆన్ ఏ మోడర్న్ కాంటెంపరరీ ఫిక్షన్ ఇన్ ఇండియన్ ఇంగ్లీష్ లిటరేచర్ అనే అంశంపై పరిశోదన దిగ్విజయంగా పూర్తిచేసిన అధ్యాపకులు యెలగొండ అంజనేయులుకు డాక్టరేట్ పొందినట్లు, అదేవిధంగా గణిత అధ్యాపకులు శ్రవణ్‌కుమార్ గణిత శాస్త్రంలో డాక్టరెట్ పొందినట్లు, ఫిజిక్స్ అధ్యాపకులు ఆదివిశ్ను భౌతికశాస్త్రంలో డాక్టరెట్ పొందినట్లు పేర్కొన్నారు. డాక్టరెట్ పొందిన అధ్యాపకులను అభినస్తూ వారిని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు, సీనియర్ అధ్యాపకులు కృష్ణమూర్తి, శ్రీనివాస్, మనోహర్, బిక్షమయ్య, కృష్ణప్రసాద్, ఉమారాణి, భాగ్య, శిరీష, విజయ్, మహేష్‌లతో పాటు అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

**గంగాధర ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్ చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గంగాధరలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నాడు అఖరి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి, ప్రత్యేక రాష్ట్రం వస్తే చీకటి అవుతుందని వైర్ల మీద బట్టలు ఎండేసుకోవాలని హేళన చేశరన్నారు. కాని తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 24 గంటల రైతులకు ఉచిత కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రమని, దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందిస్తున్న ఏకైక రాష్ట్రమని అన్నారు. కోట్లాడి తెచ్చుకున్న



తెలంగాణలో కెసిఆర్ నాయకత్వంలో 9 ఏళ్లలో రాష్ట్ర అభివృద్ధి జరిగిందని అన్నారు. దేశంలోనే కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం 2000 రూపాయల ఆసరా పెన్షన్, రైతన్నలకు పెట్టుబడి సాయంగా ఏకరకు ఐదువేల రూపాయలు రైతుబందు రైతు ప్రమాదవశాత్తు మరణిస్తే 15 రోజుల్లోపు ఐదు లక్షల రూపాయల ప్రమాదబీమా అందిస్తుందని అన్నారు. కంటి చూపు సమస్యతో బాదపడే వారికి కంటి వెలుగు కార్యక్రమంతో ఉచిత వైద్యం, కళ్లద్దాలు, కుల వృత్తులను ప్రోత్సహించి ఒక లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించిన ఏకైక రాష్టం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటీసీ పుల్కం అనురాద, ఆరుమండలాల ప్రజా ప్రతినిధులు పాల్గోన్నారు.

# చిన్న చిత్రాలను ఆదరించండి

**- ప్రముఖ దర్శకుడు రాజ్ నరేంధర్**



**జగిత్యాల,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాకు చెందిన యువ హీరోలు వెంకీ ఈశాన్ సందీప్ సక్సేన సాయిరాజ్ దాలియా షరీఫా స్నేహ శర్మ నటించిన బైరాన్‌పల్లి చిత్రం, చిత్ర నిర్మాతగా నరేష్ వర్మ, వెంకట్ కాచర్ల దర్శకత్వంలో రూపొందించిన చిత్రాన్ని ఆదరించాలని ప్రముఖ దర్శకుడు రాజ్ నరేందర్ అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత చిన్న హీరోలు నటించిన చిత్రాలకు ఆదరణ పెరిగిందని, ప్రాంతీయ నటులను ఆదరించి ప్రోత్సాహం అందించాలని రాజ్ నరేంధర్ పేర్కొన్నారు. జగిత్యాల దుర్గ థియేటర్‌లో శుక్రవారం ఉదయం ఆటతో విడుదలైన బైరాన్‌పల్లి చిత్రాన్ని అందరూ చూడాలని కళాశ్రీ అధినేత గుండేటి రాజు అన్నారు. ఈ సందర్భంగా థియేటర్‌లో కేక్‌కట్ చేసి భారీ ఎత్తున బాణా సంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు చంద్రప్రకాష్‌రావు, న్యాయవాది భూసారపు శ్రీనువాస్‌గౌడ్, గుగ్గిళ్ల రామ్, కనపర్తి మహేష్, ఎలిగేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే దశాబ్ది ఉత్సవాలను అడ్డుకుంటాం

**- టిపిసిసి అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం**



**గంగాధర ప్రభాతవార్త:** ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేర్చకుంటే దశాబ్ది ఉత్సవాలను అడుకుంటామని టిపిసిసి అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండల కేంద్రంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల పంటలు దెబ్బతిని రైతు ఇబ్బందులు పడుతుంటే, తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రభుత్వం కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందని అన్నారు. మార్చి 23న ముఖ్యమంత్రి కెసిఆర్ మహబూబాబాద్ జిల్లాలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఆ రోజు తర్వాత కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి నియోజక వర్గంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి ఎకరాకు పదివేల రూపాయల నష్టపరిహారాన్ని ప్రకటించారని అన్నారు. అ హామీని నెరవేర్చకుంటే దశాబ్ది ఉత్సవాలను అడ్డుకుంటామని అన్నారు. 10 వేల రూపాయల నష్టపరిహారాన్ని రెండు, మూడు రోజుల్లో ప్రభుత్వం రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు పురమల్ల మనోహర్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు దుబ్బాసి బుచ్చయ్య, బూర్గు గంగన్న, బట్టు లక్ష్మినారాయణ, తోట కరుణాకర్, కరీం, శ్రీనివాస్‌రెడ్డి, మహేష్ తదితరులు పాల్గోన్నారు.

# గ్రామ సభల్లోనే లబ్దిదారుల ఎంపిక చేయాలి

**రామడుగు ప్రభాతవార్త:** డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల స్థలాల లబ్దిదారుల ఎంపికను గ్రామ సభలోనే ఎంపిక చేయాలని గోపాల్‌రావుపేట సర్పంచ్ కర్ర సత్యప్రసన్న వెంకట్రాంరెడ్డి పంచాయితి కార్యాలయము ముందు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామంలోని భూములకు ధర ఎక్కువగా ఉన్నందున ఇండ్ల స్థలాల లబ్దిదారుల ఎంపికను గ్రామ సభ ద్వారా కాకుండా ఇతర పద్దతు ల ద్వారా ఎంపిక చేయడం సమంజసం కాదని అన్నారు. ఇదే విషయమై తాము తహసీల్దార్‌ను అడిగితే పంచాయితి పాలక వర్గానికి చెప్పాలని నిబంధనలు ఏమి లేవని అన్నట్లు తెలిపారు. విలువైన ఇండ్ల స్థలాలను అర్హులైన నిరుపేదలకు కాకుండా అధికార పార్టీ నేతల అండదండలున్న వ్యక్తులకు కేటాయిస్తే మాత్రం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎడవెల్లి మదుసుదన్ రెడ్డి, వార్డు సభ్యులు కవిత తదితరులు పాల్గోన్నారు.



# అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్





**ధర్మపురి,ప్రభాతవార్త :** రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సంక్షేమ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించగా మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దళితుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ దళిత బంధు ప్రవేశపెట్టి అర్హులైన లబ్దిదారులకు రూ.10 లక్షల చొప్పున అందించడం అనేది చాల గొప్ప విషయమని పేర్కొన్నారు.దళితబంధు పథకం కోసం 2023-24 సంవత్సర బడ్జెట్లో రూ.17700 కోట్లు ప్రతిపాదించడం జరిగిందని,దేశంలోని ఏ రాష్ట్రాల్లో ఇలాంటి అద్భుతమైన పథకాలు ప్రవేశపెట్టలేదని అన్నారు. వృద్దులు, వికలాంగులు, వితంతువులు, బిడి కార్మికులు,ఒంటరి మహిళలకు అండగా నిలిచేందుకు ఆసరా పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని,గత ప్రభుత్వాలు పాలనలో ఇలాంటి వారి స్థితి చాలా దీనంగా ఉండేదని అన్నారు.పేదింటి ఆడపడుచులకు వివాహం కోసం తల్లిదండ్రులు చాలా ఇబ్బందులు పడుతున్నారని గమనించిన ముఖ్యమంత్రి కెసిఆర్ కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ పథకాలను ప్రవేశపెట్టి వారి వివాహాలకు పేదింటి పెద్దకొడుకుగా అండగా నిలుస్తున్నారని అన్నారు.విద్యార్థి కోసం కోట్లాది రూపాయలు నిధులు వెచ్చించడం జరుగుతుందని,అలాగే మైనార్టీల విద్య కోసం ప్రత్యేకంగా మైనార్టీ గురుకుల పాఠశాలలకు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.అనంతరం దివ్యాంగులకు ట్రైసైకిళ్లను,గొర్రెల యూనిట్లను,అర్హులైన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషతో కలిసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,నియోజకవర్గంలోని ఎంపిపిలు,జెడ్పిటిసి సభ్యులు,బిఆర్ఎస్ నాయకులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూర్‌లో సంక్షేమ సంబరాలు

### - పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ రసమయి

**మానకొండూర్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో శుక్రవారం మండల పరిధిలోని ముంజంపల్లి గ్రామంలోని ఓ ఫంక్షన్‌హాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, రెవెన్యూ టీ-సెర్ప్, మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్దుల, ట్రాన్స్‌జెండర్ శాఖల ఆధ్వర్యంలో సంక్షేమ సంబరాలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రసమయి బాలకిషన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరిస్తూ, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చేతివృత్తుల వారికి ప్రభుత్వం మంజూరు చేసిన లక్ష రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఈవో ప్రియాంకకర్ణన్, జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్ పృథ్వీరాజ్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# నిరుపేదల జీవితంలో వెలుగులు నింపిన కేసీఆర్





### - అన్ని వర్గాల ప్రజలు ఆత్మగౌరవంతో బతకాలి
### - 9ఏళ్లలో తెలంగాణ అద్భుత ప్రగతి
### - సంక్షేమ సంబరాలు కార్యక్రమంలో మంత్రి గంగుల

**కరీంనగర్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఆత్మగౌరవంతో బతకాలన్నదే సీఎం కేసీఆర్ సంకల్పమని బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రేకుర్తి శుభం గార్డెన్‌లో నిర్వహించిన సంక్షేమ సంబరాలు కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్ పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగ 104 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను, రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా 126 గొర్రెలను లబ్దిదారులకు పంపిణీ చేశారు. 9 మంది కులవృత్తులకు రూ.లక్ష చొప్పున చెక్కులను అందజేశారు.

**ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ..** 1969 నుండి 2014 వరకు తెలంగాణ పోరాటం కొనసాగిందని, తెలంగాణ ఆకాంక్షలో న్యాయం ఉంది కనుకనే కొట్లాడి తెలంగాణను సాధించుకున్నాం అన్నారు. సమైక్య పాలనలో నిరుపేదల జీవితాలు మారలేదని, సమైక్య పాలనలో అప్పటి పాలకులు తెలంగాణ సంపదను కొల్లగొట్టారు. నీళ్లను, నిధులను, బొగ్గును దోచుకెళ్లారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలు ఆత్మగౌరవంతో బతుకుతున్నారని అన్నారు. కుల వృత్తులకు జీవం పోయాలనే సంకల్పంతో ఒక్కో కుటుంబానికి రూ.1లక్ష సాయం అందిస్తున్నామన్నారు. పేదల సంక్షేమం కోసం కేసీఆర్ కంటే గొప్పగా ఎవరూ ఆలోచన చేయలేదని అన్నారు. వృద్దులకు పెద్ద కొడుకుగా, ఒంటరి మహిళలకు అన్నగా, ఆడబిడ్డ పెళ్లికి మేనమామగా ఆసరైతున్నడని వెల్లడించారు. తెల్లారితే కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించే బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పేదల కోసం చేసేది ఏమీ లేదని అన్నారు.

**కుల వృత్తులకు నేటి నుంచి కొత్త పథకం ప్రారంభం..:** బిసి కుల వృత్తుల కుటుంబాలకు కేసీఆర్ ప్రభుత్వం అందించే రూ.1లక్ష ఆర్థిక సహాయం కార్యక్రమం నేటితో ప్రారంభం అయ్యిందని, లబ్దిదారులంతా దీనిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని మంత్రి గంగుల ఆకాంక్షించారు. రజక, నాయీబ్రాహ్మణ, అవుసుల, వడ్రంగి, చాకలి, ఆరే కటిక కుటుంబాలకు చెక్కులు అందజేశారు. కేసీఆర్ ప్రభుత్వం కుల వృత్తులకు భరోసా కల్పించేందుకు ఆర్థికంగా తోడ్పాటు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మంత్రి వెల్లడించారు. రానున్న రోజుల్లో మిగతా కుల వృత్తుల అర్హులైన లబ్దిదారులకు రూ.లక్ష చొప్పున అందజేస్తామని చెప్పారు. తెలంగాణలో నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని వెల్లడించారు. ఒక్కో విద్యార్థికి రూ.1,25,000 ఖర్చు చేస్తున్నామని, నాణ్యమైన విద్య, పౌష్టిక ఆహారం అందిస్తున్నమని తెలిపారు. మిషన్ భగీరథతో ఇంటింటికి నల్లా నీరు ఇవ్వడం వల్ల ఎండ కాలంలో ఉండే నీటి బిందెల గొడవలు నేడు లేవన్నారు. తెల్లారితే కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించే బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పేదల కోసం చేసేది ఏమీ లేదని విమర్శించారు.

**200 కోట్లతో కరీంనగర్ అభివృద్ధి..:** కరీంనగర్ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం 200 కోట్ల నిధులు కేటాయించిందని, నగరం అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని, ఎక్కడ చూసినా పనులు కొనసాగుతున్నాయి అని అన్నారు. తెలంగాణ రాకముందు కరీంనగర్ ఎలా ఉంది .. ఇప్పుడు ఎలా ఉందో ఒక్కసారి గుర్తు చేసుకోవాలని అన్నారు. గడిచిన ఏడు దశాబ్దాల కాలంలో ఎన్నో ప్రభుత్వాలు మారాయని, సీఎంలు, పీఎంలు మారారు కానీ ప్రజల బతుకులు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ వచ్చిన తర్వాత అభివృద్ధి కళ్ళముందే కనిపిస్తుందని, ఎలా ఉన్నా కరీంనగర్ ఎలా మారిందో గుర్తు చేసుకోవాలని అన్నారు. కరీంనగర్ అభివృద్ధి కోసం నిధులు నాటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డిని అడిగితే వెకిలిగా నవ్వారే తప్ప రూ.1 కూడా ఇవ్వలేదని అన్నారు. నాడు ఆసరా ఫించన్ కావాలంటే ఇంకొకరు ఆసరా ఫించన్ లబ్దిదారుడి చావు కోసం చూడాల్సిన రోజులు ఉండేవని, కాని స్వయం పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా ఫించన్లు ఇస్తున్నారని అన్నారు. సమక్షపాలనలో అప్పటి పాలకులు తెలంగాణలోని నీళ్లు, బొగ్గు కరెంటు, సంపదను దోచుకున్నారని అన్నారు. మన భూములను బీడు పెట్టి, వారి ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసుకున్నారని అన్నారు. 2014లో 1845 మందికి ఆసరా ఫించన్లు ఇస్తే తెలంగాణ వచ్చిన తర్వాత కరీంనగర్ జిల్లాలోని 38,026 మందికి ప్రతి నెల 82 కోట్ల ఫించన్లు ఇస్తున్నారు. విదేశాల్లో చదువుకునే విద్యార్థులకు 20 లక్షల ఓవర్సీస్ స్కాలర్ షిప్ అందిస్తున్నామని వెల్లడించారు. తెలంగాణ రాకపోతే సంక్షేమ పథకాలు సాధ్యమయ్యేవాని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇప్పటికి మార్పురాలేదని అన్నారు. తెలంగాణ ప్రయోజనాలు కాపాడేది కేసీఆర్ మాత్రమేనాని అన్నారు. కులవృత్తి పథకం డబ్బులను ప్రతినెల 15వ తేదీన లబ్దిదారులకు అందిస్తామని అన్నారు. దళితబంధు లాగే ఇది కూడా నిరంతర ప్రక్రియఅని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, ఎంపీపీలు పిల్లి శ్రీలత, తిప్పర్తి లక్ష్మయ్య, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నెవేని మధు, బారాసా నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్, ఆర్డిఓ ఆనంద్‌కుమార్, బీసీ వెల్ఫేర్ అధికారి రాజ మనోహర్, ఎమ్మార్వోలు వెంకట్‌రెడ్డి, నారాయణ సుధాకర్ రెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సిరిసిల్ల జిల్లా: రుద్రంగి, బోయినపల్లి
జగిత్యాల: మేడిపల్లి, సారంగపూర్, బుగ్గారం
కరీంనగర్: కరీంనగర్ టౌన్, రూరల్, క్రైం,
హుజూరాబాద్ టౌన్, రూరల్
పెద్దపల్లి జిల్లా: పెద్దపల్లి టౌన్, రూరల్, క్రైం
కమాన్‌పూర్, అంతర్గాం, రామగుండం
సంప్రదించాల్సిన చిరునామా
జె. వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్: 8008003364